18వ వసంతంలోకి
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
చిత్తూరు | తిరుపతి
సోమవారం | 9 సెప్టెంబర్ 2024 | పేజీలు 10

### కాణిపాకం గణనాథుని ఆలయంలో

# ఘనంగా ధ్వజారోహణం



**ఐరాల, మేజర్‌న్యూస్:** సత్య ప్రమాణాలకు నెలువైన కాణిపాకం స్వయంభూ శ్రీవరసిద్ది వినాయక స్వామి వారి దేవస్థానంలో ఈనెల7 వతేది శనివారం నుంచి జరుగుతున్న స్వామివారి బ్రహ్మోత్సవాలకు ఆదివారం ఉదయం ఘనంగా ధ్వజారోహణము జరిగింది. అందులో 21రోజుల పాటు జరిగే స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలకు ధ్వజారోహణముతో అంకుర్పణ చేశారు. ఉదయం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తరువాత గ్రామ సమీపంలో ఉన్న మర్రిచెట్టు కింద భూదేవతకు పూజలు నిర్వహించి పుట్టమన్ను సేకరించి మంగళవాయిద్యాలునడుమ ఘనంగా ఊరేగింపు తీసుకొచ్చారు. అలాగే ఆలయంలో వాస్తు శాంతి, గ్రామ వాస్తు నిర్వహించారు. ప్రధాన ఆలయంలోని బంగారు ధ్వజస్థంభం వద్ద



మూషికయాగం చేసి ధ్వజపూజ, బేరిపూజలు చేశారు. పూతలపట్టు ఎమ్మెల్యే కలికిరి డాక్టర్ మురళీ మోహన్ ఆధ్వర్యంలో ఆలయ ఈఓ పట్టెం గురుప్రసాద్, ప్రధాన అర్చకులు ఎన్.సోమశేఖర్, ధర్మేశ్వర్ గురుకుల్, రాఘవేంద్ర స్వామి, గణేష్ స్వామిలు, ధ్వజస్థంభానికి నవ సంది బలిచ్చారు. బ్రహ్మ స్వయంగా ముందు ఉండి నిర్వహించే స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలకు అష్ట దిక్పాలకులు, ముక్కోటి దేవతలకు స్వాగతం పలికే సూచిక మూషిక పతాకాన్ని ఎగరా వేశారు. అనంతరం ధ్వజస్థంభానికి మండపంలో ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన యాగశాల ప్రవేశాన్ని శాస్త్రోక్తంగా నవరాత్రి దీక్ష, హెూమం నిర్వహించారు. ఈమేరకు 108 కళాశాలకు ప్రత్యేక పూజలు చేసి స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు దిగ్విజయంగా నిర్వహించడానికి వీలుగా ఆలయ ఈవో పట్టెం గురుప్రసాద్‌లు ప్రధాన అర్చకులు ఎన్.సోమశేఖర్, ఉపప్రధాన అర్చకులు ధర్మేశ్వర్ గురుకుల్ స్వామి వారి కంకర ధారణ చేశారు. ఈ సంధర్భంగా ఆలయంలో ఆలయ ఉప ప్రధాన అర్చకులు ధర్మేశ్వర్ గురుకుల్ వివిధ రకాల విదేశ పరిమిళ పుష్పలతో విశేష అలంకరణ చేశారు. తరువాత భక్తులకు స్వామి వారి తీర్థ ప్రసాధాలు పంచిపెట్టారు. ఈకార్యక్రమంలో ఆలయ అధికార్లు, అర్చకులు, వేదపండితులు తోపాటు. వివిధప్రాంతల నుంచి భక్తులు తరలివచ్చారు.

# శ్రీకాళహస్తి రాజీవ్ నగర్ వాస్తవ పరిస్థితులు

**అప్పటి ఎమ్మెల్యేకు సలాం..**
**ప్రస్తుత ఎమ్మెల్యేకు లాల్ సలాం**
**శ్రీకాళహస్తి రెవెన్యూ అధికారులు పనితీరు**

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:**
శ్రీకాళహస్తి పట్టణం రాజీవ్ నగర్‌లో ఇంటి పట్టాలు మంజూరు చేసినప్పటి నుండి ఇప్పటి వరకు 20 సంవత్సరాలు అవుతున్నది. అప్పటి ఎమ్మెల్యే ఎస్సీవి నాయుడు 2004 సంవత్సరం నుండి 2009 సంవత్సరం వరకు శ్రీకాళహస్తి పట్టణం 35 వార్డులలో పేదవారిని గుర్తించి సుమారు 8 వేల మందికి ఇంటి పట్టాలు ఇవ్వడం జరిగింది. రాజీవ్ నగర్ ప్రాంతాలలో రైతులు వద్ద 500 ఎకరాలు సంబంధిత రైతులకు ప్రభుత్వం ద్వారా నష్టపరిహారం చెల్లించి భూములు సేకరించడం జరిగింది. శ్రీకాళహస్తి పట్టణం 35 వార్డులలో ఇంటి స్థలం లేని నిరుపేదలకు ఇంటి స్థలంతో పాటు ఇందిరమ్మ హౌసింగ్ రుణం ఇవ్వడం జరిగింది. అప్పటి నుండి ఇప్పటి వరకు ప్రతి ఇంటి స్థలం ఐదు నుండి పదిమంది చేతులు మారుతూ వచ్చింది. 2004 సంవత్సరంలో ప్రభుత్వ అవసరాలకు సుమారు 150 ఎకరాలు భూమిని కేటాయించడం జరిగింది. అందులో కొంత భూమిని టిడ్కో ఇళ్లకు. జగనన్న హౌసింగ్ నిర్మాణాలకు కేటాయించడం జరిగింది. కొంత భూమిని పార్కులకు. వంద అడుగుల రోడ్డు ఇరువైపులా మున్సిపల్ కాంప్లెక్స్‌లకు కేటాయించారు. రాజీవ్ నగర్ ఏర్పాటు అయిన నుండి ఇప్పటి వరకు సుమారు పదిమంది తహసీలార్లు వీఆర్ఓలు, ఆర్ఐలు మారడం జరిగింది. వారు కూడా వాళ్ల పరిధిలో రాజకీయాలకు లోబడి ఇంటి నివాస స్థలాలు పట్టాలు ఇవ్వడం జరిగింది. మిగతా భూమి కొంత కబ్జాకు గురికావడం జరిగింది. కొంత భూమి ఖాళీగా ఉన్నది. 2019 సంవత్సరం నుండి 2004 సమీపిస్తున్న ఎన్నికలకు ముందు అప్పటి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి సుమారు 3000 మందికి ఇంటి నివాస పట్టాలు ఇవ్వడం జరిగింది. ఈ క్రమంలో వైయస్సార్ పార్టీ చోటా నాయకులు టిడ్కో ఇళ్ల ముందు. ట్రైబల్స్ కాలేజీ ముందు. జగనన్న లేఔట్స్ ముందు, పిచ్చాటూర్ రోడ్డుకిరువైపులా రోడ్డు, కాలువ పోరంబోకు భూములులో సుమారు 200 ఇంటి స్థలాలు విచ్చలవిడిగా ఇతర ప్రాంతాలు వారికి విక్రయించి లక్షలు రూపాయలు సొమ్ము చేసుకున్నారు. 300 కరెంటు మీటర్లుకు సర్టిఫికెట్లు రెవెన్యూ అధికారులు, విద్యుత్ శాఖ అధికారులు, వైఎస్ఆర్ పార్టీ చోటా నాయకులు ఇచ్చి లక్షలు రూపాయలు దండుకున్నారు. శ్రీకాళహస్తి రెవెన్యూఅధికారులు అప్పటి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డికి



మిగతా 2లో

# నిస్వార్థ ప్రజాసేవకుడు కంకణాల వరప్రసాద్

**మాజీ ఎంపీ నెలవలసుబ్రహ్మణ్యం**
**ఘనంగా ప్రసాద్ నాయుడు జన్మదిన వేడుకలు**
**పలువురు నేతలు ప్రశంసల వర్షం**



**ఓజిలి, మేజర్‌న్యూస్:**
ప్రజలకు సేవ చేసిన ఎమ్మెల్యేలు ప్రజలు ఉన్నంత కాలం ప్రజలకు సేవ చేసే భాగ్యం కొందరికి మాత్రమే భగవంతుడు అవకాశం కల్పిస్తారని నిస్వార్ధ సేవకుడిగా పనిచేసినవారు ప్రజల మనసుల్లో ఎప్పటికీ గుర్తుండిపోతారని అలాంటి వ్యక్తుల్లో యంగ్ డైనమిక్ లీడర్ కంకణాల సత్య వరప్రసాదరావు ఒకరని మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం కొనియాడారు. ఓజిలిలో ఆదివారం ఆయన స్వగృహంలో ఆయన జన్మదిన సందర్భంగా ముఖ్య అతిథిగా మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం పాల్గొని ముందుగా ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని దీవించారు. మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ప్రజాసేవే పరమావధిక భావించి ప్రజలు ఆపత్కాలంలో ఆపద్బాంధవుడిగా, నిస్వార్ధ సేవకుడిగా వారి మన ప్రజలకు సేవ చేస్తూ మంచి గుర్తింపు పొందాలని కొనియాడారు. తండ్రి కంకణాల రామ్మోహన్ రావు అడుగుజాడల్లో పయనిస్తూ ఇటు తెలుగు దేశం పార్టీ కోసం, అటూ ప్రజా సంక్షేమం కోసం పాటుపడుతూ తన తండ్రి కంకణాల రామ్మోహన్ రావు చెప్పిన బాటలో పయనిస్తూ ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొని ప్రజాసేవకుడిగా గుర్తింపు పొందుతున్నారన్నారు. రాజకీయం అంటే పదవులు కాదు.. హెూదా కాదు ప్రజలకు చేయబోయే సర్వీస్ .. ప్రజలకు సర్వీస్ చేస్తేనే ప్రజలు గుర్తిస్తారంటూ.. తన పవర్‌ఫుల్ డైలాగ్స్‌తో ప్రజల మనసులో, తెలుగుదేశం పార్టీ నాయకుల్లో కార్యకర్తల్లో, అభిమానుల్లో, యూత్‌లో భారీ క్రేజ్ తెచ్చుకున్నారని కొనియాడారు. చిన్న వయసులోనే రాజకీయాల్లోకి అడుగుపెట్టి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ బాబు, సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ, మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం అభిమానాన్ని పొందారని అభినందించారు. కంకణాల సత్య వరప్రసాద్ నాయుడు రాజకీయాల్లోకి మనసున్న మహారాజుగా ప్రజల

మిగతా 2లో


## గణేష్ నిమజ్జన ఘాట్‌లో పటిష్ట భద్రత

**ఎలాంటి ఘటనకు తావులేకుండా గట్టి చర్యలు తీసుకుంటాం**

**జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు**



వివరాలు 8లో



## అద్వితీయంగా వినాయక చవితి ఉత్సవాలు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** కనీ విని ఎరుగని రీతిలో ఎవరు ఊహించని విధంగా తుమ్మలగుంటలో అద్వితీయం గా వినాయక చవితి వేడుకలను నిర్వహించారు. గత 27 సంవత్సరాలుగా తుమ్మలగుంట లోని శ్రీప్రసన్న ఆంజనేయ స్వామి ఆలయం వద్ద వినాయక చవితి ఉత్సవాలను ఆలయ ధర్మకర్త దొడ్డ కరుణా కర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా శనివారం గ్రామంలో ఏర్పాటు చేసిన సుమారు 57 విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రజలందరికీ ప్రసాదాలు పంపిణీ చేశారు. దొడ్డ కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ తుమ్మలగుంటలో మొట్టమొదటిసారిగా వినాయక చవితి ఉత్సవాలు 1997 సంవత్సరంలో ప్రసన్న ఆంజనేయస్వామి ఆలయం వద్ద ప్రారంభించి నేడు గ్రామంలో ప్రతి వీధిలో వినాయక చవితి విగ్రహాలను ఏర్పాటు చేసి ఉత్సవాలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ ఉత్సవాలన్నీ ప్రతి ఇంటి నుంచి ఒకరు పాల్గొని స్వామివారికి పూజలు నిర్వహించి ప్రసాదాలు సమర్పించారని తెలిపారు. గ్రామంలోని ప్రతి ఒక్క వ్యక్తిలో భక్తి భావాలు పెంచేందుకే ఈ విధంగా ప్రతియటా చవితి వేడుకలను ఘనంగా నిర్వహించుకుంటున్నామన్నారు. గ్రామంలో చిన్నపిల్లలకు విఘ్నాలు తొలగి, జ్ఞానము ప్రసాదించి సిద్ధి బుద్ధి విద్య అని కూడా విఘ్నేశ్వరుడు ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం ప్రతి ఒక ఇంటికి స్వామివారి ప్రసాదాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని యువత పాల్గొన్నారు.



## వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకే పొలం పిలుస్తోంది

### ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్

**పుత్తూరు, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకే పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ పేర్కొన్నారు. వ్యవసాయ విస్తరణలో భాగంగా చేపడుతున్న పొలం పిలుస్తోంది గోడపత్రికలను మండల వ్యవసాయ అధికారులతో కలిసి నగరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్. గృహం నందు చేతులు మీదుగా ఆవిష్కరించారు. వ్యవసాయ అధికారి విజయ్ కుమార్ మాట్లాడుతూ తక్కువ పెట్టుబడితో అధిక ఉత్పత్తి సాధించి రైతుల నికర ఆదాయం పెంచడానికి వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయి పర్యటనలు చేసి వ్యవసాయంను లాభసాటి గా మార్చేందుకే ప్రతి మంగళవారం బుధవారం ప్రభుత్వం పొలం పిలుస్తోంది కార్యక్రమ నిర్వహిస్తుందని తెలిపారు. రైతులు ఆధునిక పరిజ్ఞానం ద్వారా వ్యవసాయ మెలకువలు తెలుసుకొని అధిక పంట దిగుబడి సాధించి తమ ఆదాయం పెంచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వడమాల పేట మండలం వ్యవసాయ అధికారి విజయ్ కుమార్, నగరి ఏట రాఘవ, విజయపురం వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.




## వేడుకగా ఉట్టి మహోత్సవం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని రెండవ రోజు ఆదివారం ఎర్రమిట్ట యూత్ ఆధ్వర్యంలో ఉట్టి మహోత్సవాన్ని వేడుకగా నిర్వహించారు. అనంతరం ఈ ఉట్టి కొట్టే మహోత్సవంలో ప్రాంతంలోని యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా సాంస్కృతిక విభాగం కన్వీనర్ గుండాల గోపీనాథ్ మాట్లాడు తూ గణనాథుని ఆశీస్సులు అందరికీ కలగాలని స్వామివారిని వేడుకున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎర్ర మెట్ట యువత రామకుమార్, యశ్వంత్, వెంకటేష్, కీర్తన హరిప్రియ, హేమ, డిపి ఆనంద్, సుబ్రహ్మణ్యం రెడ్డి, కొండే చెంగారెడ్డి పాల్గొన్నారు.



## ఊరూవాడా కోలాహలంగా ఏకదంతుని మండపాలు

**వెంకటగిరి, మేజర్‌న్యూస్:** మండలంలో వినాయకచవితి పండుగ సందడి నెలకొంది. తొలి పూజలు అందుకునేందుకు విఘ్నేశ్వరుడు ముస్తాబయ్యాడు. వాడవాడల్లో విభిన్న హంగులతో నిర్వాహకులు వినాయక మండపాలను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. వాటికి ఏ మాత్రం తీసిపోకుండా వివిధ రూపాల్లో గణనాథుల్ని కొలువుదీర్చారు. పర్యావరణాన్ని పరిరక్షించాలనే నినాదంతో విద్యార్థులు, వివిధ స్వచ్ఛంద సంస్థలు మట్టి వినాయకుడి ప్రతిమలను ఉచితంగా పంపిణీ చేశారు. కొన్ని ప్రాంతాలలో మొక్కుకున్న కోరికలు తీర్చినందుకు స్వామి వారి ప్రతిమను ఆ గ్రామం లో అందించారు. పాలకొండ సత్రంకి చెందిన షణ్ముఖ్ నాగ రత్నమ్మ దంపతులు 28 వేల రూపాయిల బొమ్మ గ్రామం లో వినాయకచవితి వేడుకలకు అందించారు. ఈ నిర్ణయంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేసారు. మండలంలో ప్రజలందరూ భక్తి శ్రద్ధలతో ఈ పండుగను జరుపుకున్నారు.



# నిస్వార్థ ప్రజా సేవకుడు కంకణాల వరప్రసాద్

(మొదటిపేజీ తరువాయి)

మనసుల్లో చెరగని ముద్ర వేసుకున్నారు. ఆదివారం ఆయన పుట్టినరోజు సందర్భంగా ఓజిలి మండలం నలుమూలల నుంచి ఆయన అభిమానులు, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు భారీ ఎత్తున రావడం సంతోషంగా ఉందన్నారు. ఆయనకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేసి శాలువాతో సత్కరించి కేక్ కట్ చేసి మిఠాయిలను పంచిపెట్టారు. అనంతరం మండల అధ్యక్షుడు విజయ్ కుమార్ నాయుడు మాట్లాడుతూ ఓర్పు సహనం గల నాయకుడు సత్య వర ప్రసాద్ రావు అని మండలంలో పార్టీ కష్టకాలంలో ఉన్నప్పటి నుంచి పార్టీ కోసం అహర్నిశలు శ్రమించి మంచి గుర్తింపు తెచ్చుకున్నారని కొనియాడారు. కంకణాల సత్య వం ప్రసాదరావు మాట్లాడుతూ నాకు పదవులు ముఖ్యం కాదని ప్రజాసేవే తన ధ్యేయమని నా జీవితం ఉన్నంతకాలం ప్రజా జీవితంలో ఉంటూ ప్రజలకు సేవ చేస్తానని తన తండ్రి చూపిన బాటలో పైనిస్తానని ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేస్తానని ప్రజాసేవలోనే ఆత్మ సంతృప్తి కలుగుతుందని పేర్కొన్నారు. మాకు శుభాకాంక్షలు తెలియజేసిన మాజీ ఎంపీ సూళ్లూరుపేట నియోజకవర్గ ఇన్చార్జి నెలవలసుబ్రహ్మణ్యం కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే మండల అధ్యక్షులు గుజ్జలపూడి విజయ్ కుమార్ నాయుడుకి పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులకు కార్యకర్తలకు అభిమానుల కు ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం పలు ఆలయాలలో, చర్చిల్లో, మసీదులో ప్రత్యేకపూజలు నిర్వహించారు. సర్వమత ప్రార్థనలు చేశారు. భారీ కేక్‌లు కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. పలు



సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గుజ్జలపూడి విజయ్ కుమార్ నాయుడు, ఉపాధ్యక్షులు దువ్వూరు శ్రీనివాసులు రెడ్డి, తిరుపతి పార్లమెంట్ బీసీ సెల్ కార్యవర్గ సభ్యులు పాడి వెంకటసుబ్బయ్య యాదవ్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు దేవా రెడ్డి నాగేందర్ రెడ్డి, కృష్ణారెడ్డి,తిరుపతి పార్లమెంట్ ముస్లిం మైనార్టీ ఉపాధ్యక్షులు షేక్ ఖలీల్ భాషా, నన్నూరు వెంకటేశ్వర్లు, ఓజిలి వెంకటయ్య, ఓజిలి భాస్కర్, కార్తీక్ రాజు, షేక్. అల్లాబక్ష, వినోద్‌కుమార్ నాయుడు, బెల్లం ప్రభాకర్ నాయుడు, పురుషోత్తమ రాజు, కోటేశ్వరరావు, ఖాదరవల్లి, శ్రీనివాసులు రెడ్డి, మాజీ సర్పంచ్ పరంధామరాజు, ఎల్లం రాజు మధు శేఖర్ రాజు, మల్లికార్జున్ రాజు, నెల్లెం వినోద్ కుమార్ నాయుడు, రాజేష్ నాయుడు, మైలం. జయచంద్ర రెడ్డి, యోగేంద్ర, సుబ్రహ్మణ్యం రాజు, మోహన్ రాజు, కోకిల వెంకటేశ్వర్లు, ఉమ్మడి నారాయణ, సుధాకర్ రెడ్డి ,గోపాలయ్య, చంద్ర, మోహన్, వినయ్, కుమార్, అందనమాల మల్లికార్జున్ యాదవ్, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకాళహస్తి పట్టణం రాజీవ్ నగర్ వాస్తవ పరిస్థితులు

(మొదటిపేజీ తరువాయి)

రాజీవ్ నగర్ స్వరూపం మొత్తం ఖాళీలు మొత్తం ప్రభుత్వ భూములు స్కెచ్ లుతో సహా సమర్పించడం జరిగింది. అప్పుడు సలాం చేసిన వారు ఇప్పుడు లాల్ సలాం అంటున్నారు. వైయస్సార్ పార్టీ చోటా నాయకులకు నచ్చిన చోట నచ్చిన విధంగా ఇంటి పట్టాదారులను బ్లాక్ మెయిల్ చేసి బేస్మెంట్లు రాత్రికి రాత్రి కూలదోసి విక్రయించారు. అప్పుడు ఎమ్మెల్యేకి ఫిర్యాదు చేద్దామని పేదవారు పోతే వైయస్సార్ పార్టీ చోటా నాయకులు వారు టిడిపి వాళ్ళు. మన వాళ్ళు కాదు. అని చెప్పి నిరుపేదలను కడుపు కొట్టడం జరిగింది. ప్రస్తుతం ప్రస్తుత ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి రీసర్వే పేరుతో రాజీవ్ నగర్‌లో ముందుకు పోతున్నారు. ఇంటి స్థలం ఇచ్చిన మూడు సంవత్సరాలు లోపు ఇల్లు నిర్మించకపోతే లబ్ధిదారులకు ఇచ్చిన పట్టాలోనే రద్దు అవుతుంది అని రెవెన్యూ చట్టం తెలపడం జరిగింది. కొంతమంది విక్రయించిన వారు తిరిగి మరల డబ్బులు డిమాండ్ చేస్తున్నారు. పై సమస్యలన్నీ రెవెన్యూ అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి వాస్తవాలు గ్రహించాలి. లేకపోతే చాలా సమస్యలు వస్తాయి. 20 సంవత్సరాలు తర్వాత మీకు న్యాయం చేస్తామని అర్జీలు ఇవ్వండి అంటే పదివేల మంది అర్జీలు తెచ్చి ఇస్తారు. వారందరికీ ఎవరు న్యాయం చేస్తారు. ప్రతి ఒక్కరూ ఆలోచన చేయాలి. 20 సంవత్సరాలు తర్వాత రెవెన్యూ చట్టం ఏం చెబుతుంది అని అధికారులు. ప్రజాప్రతినిధులు ఆలోచన చేయాలి. ప్రస్తుతానికి రాజీవ్ నగర్ ప్రాంతంలో ఇందిరమ్మ హౌసింగ్ ఇల్లులు ఎన్నో మంజూరు కావడం జరిగింది. ఎంత మంది ఇల్లులు నిర్మించారు. ఇందిరమ్మ ఇల్లులు నిర్మించిన కాంట్రాక్టర్. హౌసింగ్ డిపార్ట్మెంట్ వారు చేసిన అభివృద్ధి ఏంది అనేది పరిశీలించాలి. రాజీవ్ నగర్ కుంభ కోణంలో అప్పటి హౌసింగ్ డిపార్ట్మెంట్ ప్రధాన అధికారి మరణించడం జరిగింది. రాజీవ్ నగర్ ప్రాంతంలో వైయస్సార్ పార్టీ ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇల్లులు నిర్మించిన లబ్ధిదారులు దగ్గర 15000 ముక్కు పిండి వసూలు చేసి సెటిల్మెంట్ చేసి ఇస్తామని చెప్పి డాక్యుమెంట్




ఇవ్వడం జరిగింది. ప్రస్తుతం స్థానిక ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి రెవెన్యూ. హౌసింగ్. మున్సిపాలిటీ అధికారులును ఒక టీం ఏర్పాటు చేసి రికార్డులు ఆధారంగా సర్వే చేస్తే నిజమైన లబ్ధిదారులకు న్యాయం జరుగుతుంది. తహసీల్దారులు, ఆర్ఐలు, వీఆర్వోలు మార్పులు. హౌసింగ్ అధికారులు మార్పులు చేయడం జరిగింది. ఇంటి స్థలం ఇచ్చారో లేదో తెలియని లబ్ధిదారులు ఉన్నారు. తన పేరుతో ఇందిరమ్మ రుణం మంజూరు అయిందో లేదో తెలియని లబ్ధిదారులు ఉన్నారు. ఇంటి స్థలం ఇచ్చారో లేదో తెలియని లబ్ధిదారులు ఉన్నారు. తన పేరుతో ఇందిరమ్మ రుణం మంజూరు అయిందో లేదో తెలియని లబ్ధిదారులు ఉన్నారు. హౌసింగ్ ఆఫీసులో రెవెన్యూ ఆఫీసులో ఉండాల్సిన రిజిస్టర్లు మున్సిపల్ అధికారులు. హౌసింగ్ అధికారులు. చోటా రాజకీయ నాయకులు ఇళ్లలో ఉన్నాయి. విక్రయించిన లబ్ధిదారులు డబ్బులు దండు కోవాలని ఎమ్మెల్యే వజ్జల వెంకట సుధీర్ రెడ్డి, రెవెన్యూ ఆఫీసులో చుట్టూ దర్జాగా తిరుగుతున్నారు.బొజ్జల గోపాల కృష్ణారెడ్డి పరిపాలనలో 2700 ఇంటి పట్టాలు అప్పటి విచారణ అధికారి తేజవతి రద్దు చేయడం జరిగింది. రాజీవ్ నగర్ భూ కుంభకోణంలో ప్రధానంగా మాజీ కౌన్సిలర్లు. హౌసింగ్ అధికారులు, మున్సిపల్ అధికారులు. శ్రీకాళహస్తి పట్టణం రెవెన్యూ అధికారులు. వైయస్సార్ పార్టీ చోటా రాజకీయ నాయకులు రాజీవ్ నగర్ ప్రాంతంలో విక్రయాలు జరిపారు. పై వారందరినీ పూర్తిగా విచారణ జరిపిస్తే వాస్తవాలు వెలుగులోకి వస్తాయి. ఇలాంటి మొక్కుబడి సర్వేలు వలన వాస్తవాలు బయటకు రావు అని పలువురు మేధావులు చర్చించు కుంటున్నారు. పిచ్చటూరు రోడ్డు ఇరువైపులా విక్రయించిన వారు దర్జాగా తిరుగుతున్నారు. కొనుగోలు చేసిన పేదవారు నష్టపోవడం జరిగింది. వారికి న్యాయం చేసే విధంగా స్థానిక ఎమ్మెల్యే చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. రాజీవ్ నగర్ వాస్తవ పరిస్థితులు స్థానిక ఎమ్మెల్యే తెలుసుకొని ప్రభుత్వ ఆస్తులు కాపాడాలని కోరుతున్నారు.



## గణపతి ఆశీస్సులు అందుకున్న : డాలర్స్ దివాకర్ రెడ్డి

**రేణిగుంట, మేజర్‌న్యూస్:** రేణిగుంట పట్టణ పరిధిలోని పాంచాలి నగర్ యూత్ బుల్లెట్ రాజా యువత ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విజయ గణపతిని దర్శించుకున్న తిరుపతి జిల్లా తెలుగు దేశం నాయకులు డాలర్స్ దివాకర్ రెడ్డి. గణేష్ మండపం వద్దకు విచ్చేసిన ఆయనకు యువత బాణ సంచలతో పూలమాలతో ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో రేణిగుంట టిడిపి గ్రామపంచాయతీ, వార్డు సభ్యులు ఎంజీ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం విజయ గణపతి దర్శించుకున్న దివాకర్ రెడ్డికి కమిటీ సభ్యులు శివకుమార్, కిషోర్, విశాల్, తేజ, షఫీ, సూర్య, బాలాజీ ప్రసాదం అందజేశారు.



## రామానాయుడుపల్లిలో చవితి వేడుకలు

**గంగాధరనెల్లూరు, మేజర్‌న్యూస్:** వినాయకచవితి పర్వదినాన్ని పురస్కరించుకుని గంగాధర నెల్లూరు మండల పరిధిలోని రామానాయుడు పల్లి గ్రామంలో వినాయక చవితి విగ్రహాన్ని గ్రామస్థుల ఆధ్వర్యంలో వైభవంగా ప్రతిష్టించారు. గ్రామంలో వెలసి ఉన్న ఆలయంలో వినాయక చవితి ఉత్సవాల ను గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు ఎత్తయి న వినాయక విగ్రహాన్ని ప్రతిష్టించి పూజలు చేశారు. అలాగే మండలంలోని పలు ఆలయాల్లో వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని ముస్తాబు చేశారు. ప్రజలు భక్తిశ్రద్ధలతో వినాయక చవితి ఉత్సవాలను వైభవంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో రామానాయుడు పల్లి గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## ఎస్ఐని కలిసిన వినోద్ కుమార్ నాయుడు

**ఓజిలి, మేజర్‌న్యూస్:** నూతన ఎస్ఐ కె.స్వప్నని ఓజిలి మండలం ఐటిడిపి మండల అధ్యక్షులు నెట్టెం వినోద్‌కుమార్ నాయుడు, సగుటూరు యూనిట్ ఇంచార్జ్ బెల్లం ప్రభాకర్ నాయుడు తెలుగుదేశం పార్టీ నాయకులు గ్రామ మర్యాద పూర్వకంగా ఆదివారం కలిసి పుష్పగుచ్చం అంద జేసి శాలువతో సత్కరించి అభినందనలు తెలియ జేశారు. మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజలకు సేవలు అందించాలని కోరారు. పేదవారికి, సామాన్య ప్రజలకు పోలీస్ స్టేషన్‌లో న్యాయం జరిగేలా చూడాలని కోరారు. అప్పుడే పోలీసు వ్యవస్థ మీద ప్రజలకు గౌరవం పెరుగుతుందన్నారు. ఆయన వెంట తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## బోయకొండ గంగమ్మకు ప్రత్యేక పూజలు

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** మండలంలోని ప్రముఖ శక్తి క్షేత్రమైన బోయకొండ గంగమ్మ నుదర్శించుకోవడానికి ఆంధ్ర కర్ణాటక తమిళనాడు రాష్ట్రాల నుంచి అధిక సంఖ్యలో ఉదయం 6 గంటలకు బారులు తీరారు వర్షం సైతం లెక్కచేయకుండా అమ్మ వారిని దర్శించుకోవడానికి మొక్కులు తీర్చుకోవడానికి ముడుపులతో క్యూలైన్లను మహిళలు అధిక సంఖ్యలో వచ్చారు. ఆదివారం సెలవు రోజు కావడం అయినందు వల్ల స్కూల్ విద్యార్థులు అధిక సంఖ్యలో అమ్మవారిని దర్శించుకున్న ప్రధాన అర్చకులు అమ్మవారిని ప్రత్యేక అలంకరణలో దర్శనమిచ్చారు. భక్తులకు ఏ ఇబ్బంది కలగకుండా ఆలయ ఈవో ఏకాంబరం తాగునీరు తీర్థప్రసాదాలు అందరికీ అందేలా సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. అర్చకులు గంగిరెడ్డి, కృష్ణప్ప, సుధాకర్, రాము, రాజన్న, ప్రసాద్, చిన్న గంగిరెడ్డి, ఆలయ సిబ్బంది రామనాథం, వీరకుమార్, కృష్ణారెడ్డి సుధాకర్ రెడ్డి సురేందర్ రెడ్డి సూరి, తాతయ్య పాల్గొన్నారు.



## పండ్ల మొక్కలను పేద మహిళలకు పంపిణీ చేయండి



**పలమనేరు, మేజర్‌న్యూస్:** పలమనేరు ప్రకృతి కన్వీనర్ మల్లిచెట్ల దేవేంద్ర జెటిడి, బెంగళూరు యక్ష వారి సౌజన్యంతో గ్రామీణ పేద మహిళలకు పండ్ల మొక్కలను పంపిణీ చేయాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మొదటగా పలమనేరు పరిసర గ్రామాలలో హైబ్రిడ్ నేరేడు మొక్కలు పంచారు. పర్యావరణ ప్రేమికులైన సాఫ్ట్వేర్ ఉద్యోగస్తులు మీకు తెలిసిన గ్రామీణ మహిళలకు పండ్ల మొక్కలు కొని ఇచ్చిన వారు ఆర్థికంగా బలోపేతం అవ్వడమే కాకుండా పర్యావరణానికి కూడా మేలు చేసిన వారు అవుతారు. మీరు మొక్కలు నాటలేనప్పుడు నాటగలిగిన వారికి ఇవ్వాలని మల్లిచెట్ల దేవేంద్ర కోరారు.

## పట్టణంలో ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి : వన్ టౌన్ సీఐ

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణంలో వాహన దారులు. వ్యాపారస్తులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని శ్రీకాళహస్తి పట్టణం సర్కిల్ ఇన్స్పెక్టర్ డి.గోపి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో వాహనదారులు, వ్యాపారస్తులు ట్రాఫిక్ నిబంధ నలు పాటించాలని. దేవస్థానానికి వచ్చే భక్తులకు ఏటువంటి ఇబ్బందులు కలకూడదని తెలిపారు. ప్రధానంగా బలరాం థియేటర్ మార్కెట్ వీధిలో వ్యాపారస్తులు రోడ్డు ఇరువైపులా వాహనాలకు



దారి వదిలి వ్యాపారం చేసుకోవాలని కోరారు. ఆటోలు నడిపే డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటించాలని లేని పక్షంలో చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. శ్రీకాళహస్తీ పట్టణంలో సంఘవ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడే వారిని కఠినంగా శిక్షిస్తామని తెలిపారు. పేకాట, గంజాయి, లాటరీలు, ఆన్లైన్ నెంబర్లు అడగడం వలన యువతీ యువకులు కుటుంబాలు సర్వ నాశనమవుతున్నాయి. వాటికి దూరంగా ఉండాలని కోరారు. సంఘ వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడే వారిపై ప్రత్యేక నిఘా పెట్టామని తెలిపారు.

## జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడిగా భాస్కర్

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** చిత్తూరు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా పోటుగారి భాస్కర్ నియమితుల య్యారు. ఈ మేరకు రాష్ట్ర పిసిసి అధ్యక్ష రాలు షర్మిల రెడ్డి ఒక ప్రకటనలో తెలియజేశారు. మొదటి నుండి పోటుగారి భాస్కర్ కాంగ్రెస్ పార్టీ కోసం గ్రామస్థాయి నుండి కష్టపడి



పనిచేస్తూ వెదురుకుప్పం మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడుగా, గంగాధర నెల్లూరు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడుగా, జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా, వెదురుకుప్పం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా, చిత్తూరు జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడిగా రెండు పర్యాయాలు, గత సంవత్సరం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులుగా నియమితులై గత ఎన్నికల్లో తనదైన శైలిలో పార్టీ కోసం కష్టపడి కాంగ్రెస్ పార్టీ అధిష్టానం మెప్పు పొందారు. చిన్ననాటి నుండి క్రమశిక్షణ గల,నిబద్దత గల నాయకుడిగా అంచలంచలుగా ఎదు గుతూ తిరిగి నేడు మళ్లీ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడిగా నియమింప చేసిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలకు తాను కృతజ్ఞుడుగా ఉంటూ తనకు అప్పజెప్పిన పదవిని బాధ్యతగా చేపట్టి చిత్తూరు జిల్లాలో కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు కృషి చేస్తానని పోటుగారి భాస్కర్ తెలిపారు.

## సీసీఎల్ఏ ఉత్తర్వులను అమలు చేయని అధికారులు

### లోకాయుక్తలో ఫిర్యాదు చేయనున్న కార్డ్స్ సంస్థ అధ్యక్షురాలు

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** మండలంలో చారాల గ్రామంలో ప్రభుత్వంచే గుర్తింపు పొందిన స్వచ్ఛంద సేవా సంస్థ సెంటర్ ఫర్ ఆక్ట్స్ అండ్ రైట్స్ డెవలప్మెంట్ సొసైటీ మొదటి జనరల్ బాడీ సమావేశంలో సభ్యులు వివిధ సమస్యలను తెలియ జేశారు. చౌడేపల్లి మండలం దుర్గసముద్రం గ్రామపంచా యతీ చారాల సీఎల్‌డిపిలో లబ్దిదారు లకు చెందిన భూములను కొందరు రాజకీయ నాయకులు ఆక్రమించుకు న్నారని, గత రెండు రోజుల క్రితం అధ్యక్షురాలి పైన, సంయుక్త కార్యదర్శి పైన దాడి చేసిన విషయం తెలిసినదే. కావున ఈ భూ ఆక్రమణలను గతంలో చీఫ్ కమీషనర్ ఆఫ్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ వారి దృష్టికి తీసుకొని వెళ్ళడం జరిగింది. ఈ సారి ఆధారాలతో సహా జిల్లా కలెక్టర్, కమిషన్, మానవహక్కులు, లోకాయుక్త దృష్టికి తీసుకొని వెళ్ళాలని సభ్యులు తెల్పారు. అలాగే చారాల గ్రామపంచాయతీ లో చారాల యస్సి కాలనీలో డ్రైనేజీ కాలవల ఆక్రమణను తొలగించాలని గతం లో ఎన్నోసార్లు సర్పంచ్ దృష్టికి, పంచాయతీ కార్యదర్శి దృష్టికి తీసుకొని వెళ్ళడం జరిగింది.కమీషన్ ఇచ్చిన ఉత్తర్వులని అమలు చేయని తాహశిల్దార్, మండల పరిషత్ అధికారులపై లోకాయుక్తను ఆశ్రయించాలని, అలాగే శెట్టిపేట రెవిన్యూ సర్వే నెంబర్ 172లో గల 25.15 ఎకరాల జమ్మి కుంటను ఆక్రమించిన విషయ మై కమిషన్ నుంచి వచ్చిన ఉత్తర్వులను పట్టించు కోని తహశిల్దార్‌పై సీసీఎల్‌ఏ, లోకాయుక్తలో ఫిర్యాదు చేయనున్నట్లు సభ్యులు ఏకపక్షతీర్మాణం చేశారు. అలాగే పెద్దపంజాణి మండలంలో పెద్దపంజాణి రెవిన్యూ సర్వే నెంబర్ 466/1లో 3.78 సెంట్లు భూమి మహబూబ్ బీ పేరున కలదు.సదరు భూమికి నకిలీ పత్రాలు తయారు చేసుకొని బషీరాభీ పట్టాదారు పాసుపుస్తకం చేయించుకున్నారని,అలాగే పెద్దవెలగటూరు గ్రామం షికారి పాళ్యంకి చెందిన ఈశ్వర్ సింగ్ పేరున గల సర్వే నెంబర్ 23/1ఎ విస్తీర్ణం 3.51 ఎకరాల సెటిల్ భూమిని అప్పిన పల్లికి చెందిన ఏ.రామకృష్ణ ఆక్రమించు కున్నారని ఈశ్వర్ సింగ్ కుమార్తె శ్రావణి సెంటర్ ఫర్ ఆక్ట్స్ అండ్ రైట్స్ డెవలప్మెంట్ సొసైటీకి పిర్యాదు చేశారు. ఈ రెండు సమస్యల పైన కూడా జిల్లా కలెక్టర్, లోకాయుక్తా, సీసీఎల్‌ఏలో ఫిర్యాదు చేయనున్నట్లు ఆ సంస్థ అధ్యక్షురాలు ఉత్తరాది గీత అన్నారు.



## ఇకనైనా తప్పుడు ప్రచారాల్ని మానండి

### చంద్రగిరి వైకాపా నేతలపై టీడీపీ నేతల ఆగ్రహం

**తిరుపతి ప్రెస్‌క్లబ్, మేజర్‌న్యూస్:** చంద్రగిరి నియోజకవర్గంలోని వైసీపీ నేతలు వారి పార్టీ ప్రధాన పత్రికలో టిడిపి ఎమ్మెల్యే పులివర్తి నాని అనుచరగణంపై తప్పుడు ఆరోపణలు చేస్తూ..దానిని వారి పత్రికలో ప్రచురిస్తూ శునకానందం పొందుతున్నారని తెలుగుదేశం పార్టీ తిరుపతి రూరల్ మండల అధ్యక్షుడు ఈశ్వర్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం సాయంత్రం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో మీడియా ముందు చంద్రగిరి ఆరు మండలాల అధ్యక్షుడు సుబ్రహ్మణ్యం నాయుడు, రఘురాం, చిన్న గొట్టికల్లు మురళి, తెలుగు యువత కత్తి సుధాకర్ తదితరులతో కలిసి ఈశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఎవ్వరైనా తప్పు చేస్తే మీడియాలో ప్రచురించాలన్నారు. కానీ..మాజీ ఎమ్మెల్యే ఆజ్ఞలతో తమపై తప్పుడు వార్తలు రాయడం తగదన్నారు.ఆరోపించిన వాటిని నిరూపించగలరా అని ప్రశ్నించారు.గతంలో పేపర్ ఉంది కదా అని, తప్పుడు వార్తలు "పచ్చ గద్దలు మతం భూముల కబ్జా" శీర్షికన తదితర వార్తలు రావడం అబద్ధాలని గ్రహించిన ఓటర్లే వైసిపిని ఇంటికి పంపారని తెలియజేశారు. వైసీపీ చేసిన అవినీతి కుంభకోణాల్ని టిడిపి బయట పెడుతుందన్న విషయం ఏమైందని ఓ విలేఖరి ప్రశ్నించగా..ఈశ్వర్ రెడ్డి జవాబు చెబుతూ తమ ఎమ్మెల్యే నాని ప్రమాణ స్వీకారం చేసి మూడు నెలలు అయిందని, వైకాపాకు ముందుంది ముసళ్ళ పండగని అన్నారు. ఆధారాలతో సహా అన్ని బయట పెడతారని మీడియాకు తెలియజేశారు. చేతిలో పాంప్లెట్ పేపర్ ఉంది కదా అని తప్పుడు రాతలు రాస్తే ప్రజల మనసులో తుడిచి పెట్టుకుపోతారని హెచ్చరించారు.



### ప్రకటన

తిరుపతి జిల్లా గుడూరు పట్టణం దిగువ వీరారెడ్డి పల్లి డోర్‌నెం : 1/375 ఇంటిలో నివాసం ఉంటున్న **సంచి వెంకటేశ్వరి వై/ం చిరంజీవి** అను నాకు సంబంధించిన డాక్యు మెంట్ 4706/2019 పోయినది. సదరు డాక్యుమెంట్ ఎవరికైనా ఎక్కడైనా దొరికిన ఎడల **సెల్: 9491451553**కు సంప్రదించి అందించగలరు.

# కాణిపాకం దేవస్థానంలో వైభవంగా వినాయక చవితి వేడుకలు





**ఐరాల, మేజర్‌న్యూస్:** ప్రమాణాలకు పప్రసిద్ది కాంచిన కాణిపాకం స్వయంభూ శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి దేవస్థానంలో శనివారం వినాయకచవితి వేడు కలు అత్యంత వైభంగా జరిగాయి. ప్రతి ఏటా బ్రహ్మో త్సవాలకు ముందు రోజు వినాయకచవితి వేడుకలు జరుగుతుంటాయి. ఈమేరకు శనివారం దేవస్థానంలో వినాయక చవితి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈసందర్భంగా వేకు జామున 4 గంటలనుంచే స్వామి వారికిసుప్రభాత సేవ,బిందు తీర్థం, నిర్వహించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. అదేవిధంగా ఉదయం స్వామి వారికి అభిషేకం నిర్వహించారు.అలాగే ప్రధానాలయంలోని గర్భాల యం, అంత్రాలయం, శ్రీ వీరాం జనేయస్వామి ఆలయం, నవగ్రహాల ఆల యం, అద్దాలు మేడ, శుభదమండపం, బంగారు ధ్వజస్థభం లను వివిధ రకాల విదేశ పరిమిళ పుష్పాలతో,మామిడి తోరణాలు, అరటి బొడ్డెలు, వివిధ రంగుల విద్యుత్ దీపలం కరణ భక్తులను ఆకట్టుకున్నాయి. అలాగే రాత్రి సిద్ధి బుద్ది సమేత శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి ఉత్సవ మూర్తుల కు గ్రామోత్సవం ఘనంగా నిర్వహిం చారు. ఆలయ వరుస ఉభ యదార్లు అయిన కాకర్లవారిపల్లికి చెందిన గాలి మునస్వామి నాయుడునుభయదార్లుగా వ్యవహరించారు. అనంతరం వివిధ రకాల పరిమిళ పుష్పాలతో విశేషంగా అలంకరించిన ఉత్సవ మూర్తులను మంగళ వాయిద్యాల నడుమా గ్రామా పురవీధులు గుండా ఊరేగించారు.శనివారం వేకుజామున నుంచే భక్తులు స్వామి వారి దర్శనార్థం కులైన్లలో బారులు తీరిరారు. సాయంత్రం కాణిపాకం గ్రామానికి చెందిన విగ్నేశ్వర యువజన సంఘం వారిచే పుష్పకావళ్ళు సమర్పించారు. ఈసం దర్భంగా మనరాష్ట్రం నుంచే కాకుండా తమిళ నాడు,కేరళ, కర్ణాటక, మహారా ష్టం, తెలంగాణ వంటిపోరుగు రాష్ట్రాల నుంచి స్వామి వారి సందర్శనార్థం తరలి వచ్చిన భక్తులకు దేవస్థానం అధికార్లు,,ఎలాంటి అసౌకర్యం కల్గకుం డస్వామివారి దర్శన భాగ్యం కల్పించారు. భక్తులకు స్వామివారి ఉచిత అన్న ప్రసాదం, వాటర్ బాటల్స్ అందజేశారు. ప్రధాన ఆలయంలో ఏర్పాటు చేసిన వినాయక స్వామి ప్రతిమలు భక్తులను ఆకట్టు కున్నాయి. స్వామి కళ్యాణోత్సవం, వినాయక వ్రతకల్పం వంటి కార్యక్రమాలు భక్తులను ఆకట్టుకున్నాయి. అనంతరం పూతలపట్టు ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళీ మోహన్ అలయ ఈఓ పెట్టెం గురుప్రసాద్‌లు చేతులు మీదగా స్వామి వారి బ్రహ్మోత్సవాల సంధర్భంగా గణేష్ దీక్ష మాలధారణ ఇరుముళు విరమణ హెూమగుండాలను ప్రారంభించారు.



**వరసిద్ధునికి పూతలపట్టు ఎమ్మెల్యే కె.మురళీ మోహన్ దంపతులు ప్రభుత్వం నుండి పట్టు వస్త్రాలు సమర్పణ**

కాణిపాకం దేవస్థానంలో సోమవారం జరిగిన వినాయక చవితి పర్వదినాన్ని పుర ష్కరించుకొని స్వయంభూ శ్రీ వరసిద్ది వినాయక స్వామి వారికి పూతల పట్టు ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళీ మోహ న్ దంపతులుచే దేవస్థానం అతిథి గృహం నుంచి పట్టువస్త్రాలు తీసుకొని రాగా పూతల పట్టు రాజగోపురం వద్ద ఆలయ ఈవో పెట్టెం గురుప్రసాద్, అర్చకులు, వేదపండి తులు పూర్ణకుంభలతో ఘనంగా స్వాగతం పలికారు తరువాత వారు స్వామివారి కల ళ్యాణవేదికలో భక్తి శ్రద్ధలతో నిర్వహించిన వినాయక వ్రతకల్పం పూజా కార్యక్రమ.ములో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి సేవలోపాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు అభిషేకం నిర్వహించినారు. తరువాత ఎమ్మెల్యే దంపతులు అశ్వరచన మండపంలో వేదపండి తులచే అశ్వరచన చేసిన తరువాత, వారికి ఆలయ ఈఓ పట్టెం గురు ప్రసాద్ స్వామివారి తీర్థ ప్రసాదాలు, చిత్ర పటాలు, శేషవస్త్రాలు అందజేశారు. ఈకార్యక్రమంలో చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, జిల్లాఎస్పీ మణికంఠ చందోలు, చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్, ఐరాల జిల్లా పరిషత్ సభ్యులు సుచిత్ర కన్నయ్య నాయుడు, కాణిపాకం ఆలయ మాజీ ట్రస్టుబోర్డు ఛైర్మెన్ మణినాయుడు,,ఆలయ ఉభయదార్లు సంఘం అధ్యక్షులు ఈశ్వర బాబు, కాణిపాకం మాజీ సర్పంచ్ మధుసూదన్ రావు, ఎఈఓ లు విద్యాసాగర్ రెడ్డి, ఎస్వీ కృష్ణారెడ్డి, హరిమాధవ రెడ్డి, డిఎస్పీ సాయినాధ్, ఆర్డీఓ చిన్నయ్య,జిలాల్లోని వివిధ శాఖల అధికార్లుతోపాటు ఆలయ ప్రధాన అర్చకులు ఎన్ సోమశేఖర్, పలువురు అర్చకులు,వేదపండితులు,ఉభయదార్లు తదితరులు పాల్గొన్నారు.

**వరసిద్ధునికి పట్టువస్త్రాలు సమర్పణ:** శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి సోమవారం జరిగిన వినాయకచవితి పర్వదినాన్ని పురిష్కరించు కొని చిత్తూరు జిల్లా ఐరాల మండల అడపగుండ్లపల్లి గ్రామానికి చెందిన మహాదేవనాయుడు ప్రతి ఏటా వినాయక చవితి సంధర్భంగా స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించడం ఆనువాయితీగా మారింది. అందులో భాగంగానే అడపగుండ్లపల్లి గ్రామానికి చెందిన కీర్తి శేశులు గురజాల మహాదేవ నాయుడు జ్ఞాప కార్థం కుటుంబకనకరాజులు,పూర్ణ చంద్ర దంపతులు సభ్యులు స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించారు.

# చినుకు పడితే చిత్తడే.. అధ్వానంగా పారిశుద్ధ్యం...

## – కన్నెత్తి చూడని అధికారులు..

శ్రీకాళహస్తిరూరల్, మేజర్‌న్యూస్: పట్టణ సమీపంలో నారాయణపురం గ్రామంలో చినుకు పడితే చిత్తడే రోగాలు బారిన పడి మంచాలకే పరిమితమవుతున్న అధికారులు గ్రామం వైపు కన్నెత్తి చూడటం లేదని స్థానికులు వాపోతున్నారు. వినాయక చవితి సందర్భంగా దూర ప్రాం తాల నుంచి సొంత ఊరికి రావడంతో రోడ్ల పరిస్థితి చూసి అవా క్కవుతున్నారు. బురద భయంగా ప్రధాన రోడ్లు, అధ్వానంగా పారిశు ధ్యం రంగు మారి వస్తున్న త్రాగునీరు. దీంతో గ్రామంలో సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందుతున్నాయి. పట్టణానికి అతి సమీపంలో ఈ గ్రా మంలో పాలకులు మారినా, అధికారులు మారినా, సమస్యలు మాత్రం పరిష్కరించలేకపోతున్నారు. ఇక గ్రామంలో హరిజనవాడలో సిసి రోడ్లపై బురద సైడ్ కాలవల్లేక దోమలు స్వైర విహారం చేస్తున్నాయి. దీంతో సీజనల్ వ్యాధులు అధికమవుతున్నాయి. ఇకనైనా సంబంధిత మండల అధికారులు, సచివాలయ అధికారులు గ్రామంలో సమస్యలు పరిష్కరించి రోడ్లపై కనీసం బ్లీచింగ్ పౌడర్ అయిన చల్లండి అంటూ కోరుకుంటున్నారు.



# ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలి : ఎమ్మెల్యే, మేయర్

**-నగరపాలక సంస్థలో ఘనంగా వినాయక చవితి వేడుకలు**

**తిరుపతి, మేజర్‌న్యూస్:** విఘ్నాలకు అధిపతి అయినా విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవించాలని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, మేయర్ డాక్టర్ శిరీష అన్నారు. తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయం లో శనివారం వినాయక చవితి వేడుకలు ఘనంగా జరిగాయి. ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, మేయర్ డాక్టర్ శిరీష, డిప్యూటీ మేయర్ ముద్ర నారాయణ, కార్పొరేటర్లు ఆర్. సి. మునికృష్ణ, పొన్నాల చంద్ర, అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ అమరయ్యలు పాల్గొని గణనాదుడికి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వినాయకుడి ఆశీస్సులతో తిరుపతి నగర ప్రజలు, అధికారులు, సిబ్బంది సుఖసంతోషాలతో జీవించాలని అన్నారు. అమరావతిలో ఏర్పడిన ఇబ్బందులు అన్ని నేటితో తొలగిపోవాలని, ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి ప్రజల కోసం పడుతున్న కష్టానికి ఆ దేవదేవుని ఆశీస్సులు మెండుగా ఉండాలని అన్నారు. విఘ్నాలు తొలగించే విఘ్నేశ్వరుడి పూజల్లో పాల్గొనడం సంతోషం అన్నారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవించాలని ప్రార్తిస్తున్నానని అన్నారు. ఈ పూజా కార్యక్రమాలలో సూపరింటెండెంట్ ఇంజినీర్ మోహన్, డి. ఈ. విజయకుమార్ రెడ్డి, డి.సి.పి. శ్రీనివాసులు రెడ్డి, రెవిన్యూ ఆఫీసర్ సేతుమాధవ్, మేనేజర్ చిట్టిబాబు, వెటర్నరీ ఆఫీసర్ నాగేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## నేడు మీకోసం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

**తిరుపతి, మేజర్‌న్యూస్:** విజయవాడ వరద ముంపు సహాయక చర్యల్లో కమిషనర్‌తో పాటు కొంతమంది ముఖ్య అధికారులు విధులు నిర్వహిస్తున్నారు . అలాగే సోమవారం తిరుపతి నగరంలో సామూహిక నిమజ్జన కార్యక్రమం ఉన్నందున కొంత మంది అధికారులు అక్కడ విధుల్లో ఉన్నారు. అయినా ప్రజా సమస్యల పరిష్కారానికి అందుబాటులో ఉన్న అధికారులతో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమం నిర్వహిస్తున్నామని, ఈ సోమవారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు అదనపు కమిషనర్ వారు అర్జీలు స్వీకరిస్తారు. కావున ప్రజలు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ ఎన్.మౌర్య తెలిపారు. అర్జీదారులు వినతిపత్రంతో పాటు ఆధార్ కార్డు జతపరిచి, పనిచేయు ఫోన్ నంబర్లను పొందుపర్చాలని కమిషనర్ తెలిపారు.

# మట్టివిగ్రహాల పంపిణీ చేసిన జనసైనికులు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** పర్యావరణ పరిరక్షణ లక్ష్యంగా జనసైనికులు టింపూర్ దిలీప్ కుమార్ రాయల్, గణేష్ రాయల్ ఆద్వర్యంలో వినాయక మట్టి విగ్రహాలను పంపిణీ చేశారు. లక్ష్మీపురం సర్కిల్ సాయిబాబా ఆలయం వద్ద శనివారం ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు ముఖ్య అతిథిగా హాజరుకాగా తిరుపతి పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు నరసింహ యాదవ్, మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ, ఉమ్మడి చిత్తూరు జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్, టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ కోడూరు బాలసుబ్రమణ్యం, టిడిపి కార్యనిర్వహణ కార్యదర్శి మబ్బు దేవన నారాయణరెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు ఎన్ వి ప్రసాద్, జేబీ శ్రీనివాస్, జనసేన నియోజకవర్గ ఇన్చార్జి కిరణ్ రాయల్, మునిశేఖర్ రాయల్, నగర అధ్యక్షుడు రాజారెడ్డి, టిడిపి నగర ప్రధాన కార్యదర్శి నైనర్ మహేష్ యాదవ్, హేమ కుమార్, సరిత నాగరాజు, ఆనంద్‌తో కలసి సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి 516 మట్టి వినాయక విగ్రహాలను ప్రజలకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు మీడియాతో మాట్లాడుతూ ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ పిలుపుమేరకు మూడో డివిజన్ జనసైనికులు మట్టి విగ్రహాలను ప్రజలకు పంపిణీ చేశారని తెలియజేశారు. పర్యావరణాన్ని పరిరక్షించే అభివృద్ధి ప్రస్థానం జనసేన లక్ష్యమని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలిపారు. నీటిలో త్వరగా కరిగిపోయే వినాయకులను పూజించడం వల్ల పర్యావరణానికి మంచిదని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆర్ శరత్ కుమార్, మునికృష్ణయ్య, రఫీ హిందుస్తానీ, అశోక్, గాలి శ్రీనివాసులు, ఐటి సోమశేఖర్, వార్డు కూటమి నాయకులు పాల్గొన్నారు.



## వినాయక చవితి వేడుకల్లో ఎమ్మెల్యే థామస్

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** కార్వేటిన గరం సమీకృత హాస్టల్ సమీపంలో ఉన్న రోడ్డు భవనాల శాఖ అతిథి గృహంలో వినా యక చవితి వేడుకల్లో గంగాధర్ నెల్లూరు ఎమ్మెల్యే డాక్టర్ వి.ఎం థామస్ పాల్గొన్నా రు. నియోజకవర్గం ప్రజలందరూ సుఖసం తోషాలతో ఉండాలని తెలిపారు. ఈ కార్యక్ర మంలో ఎస్ఆర్ పురం మండల అధ్యక్షులు జయశంకర్ నాయుడు కార్వేటినగరం మండల అధ్యక్షులు చంగల్రాయ్ యాదవ్ గంగాధర్ నెల్లూరు మండల అధ్యక్షులు స్వామి దాస్, జనసేన పార్టీ ఇంచార్జ్ పొన్న యుగంధర్, నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



### విజయవాడ వరద బాధితులకు

# శ్రీకాళహస్తి నుండి రూ.2 కోట్ల విరాళం

### - ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** విజయవాడ వరద బాధితులకు శ్రీకాళహస్తి నియోజకవర్గం నుండి 2 కోట్లు రూపాయలు వివిధ పరిశ్రమల ద్వారా వసూలు చేసి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, నారా లోకేష్‌కు చెక్కు రూపంలో ఇవ్వనున్నట్లు ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజయవాడ పరిసర ప్రాంతాలలో సుమారు 50 సంవత్సరాలలో ఎప్పుడు లేని విధంగా వర్షాలు కురిశాయి. దీని ఫలితంగా విజయవాడ నగరంలో ప్రజలు సర్వం కోల్పోవడం జరిగింది. బెజవాడ ప్రజలు అవసరాలు కొరకు సీఎం రిలీఫ్ ఫండ్‌కు శ్రీకాళహస్తి నియోజకవర్గం ప్రజల నుండి. వివిధ పరిశ్రమలు ద్వారా విరాళాలు సేకరించి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా పంపనున్నట్లు తెలిపారు. అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించి విరాళాలు ఇవ్వాలని కోరారు.

# భారీ వాహనాలు పట్టణంలోకి రాకుండా చర్యలు తీసుకోండి

### - ఎమ్మెల్యే పాశిం



**గూడూరురూరల్ మేజర్‌న్యూస్:** పట్టణంలోకి భారీ వామనాలు రాకుండా చర్యలు తీసుకోవాలని ఎంఎల్ఏ పాశిం సునీల్‌కుమార్ అధికారులను ఆదేవించారు. శుక్రవారం సాయంత్రం ప్రధాన రహదారిపైఉ అధికారులు, పోలీసులతో మాట్లాడుతూ టిప్పర్లు, భారీ వామనాలు అంబేద్కర్ నగర్ లోని అండర్ బ్రిడ్జి వైపు వెళ్లేలా చర్యలు తీసుకోవాలని పోలీసులను ఆదేశించారు. అండర్ బిడ్జి వద్ద నీరు నిలవకుండా చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యేకి వెల్లడించారు. పట్టణంలోని అశోక్ నగర్, అంబేద్కర్ నగర్ వద్ద ఉన్న అండర్ బ్రిడ్జిలను ఎమ్మెల్యే ఆర్ అండ్ బి, పోలీస్ అధికారులు పరిశీలించారు. కోర్టు సెంటర్ వద్ద ఇటీవల టిప్పర్ ఢీకొని కూలిపోయిన స్తంభాన్ని పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పట్టణంలో టిప్పర్లు అశోక్ నగర్ అండర్ బ్రిడ్జ్ వద్ద రాకపోకుల సాగించడంతో నిరంతరం ట్రాఫిక్ సమస్య వస్తుందని, టిప్పర్లు అంబేద్కర్ నగర్ అండర్ బ్రిడ్జి వైపు రాకపోకలు సాగించేలా పోలీసులు చర్యలు తీసుకోవాలని ఆదేశించమని వెల్లడించారు. అంబేద్కర్ నగర్ ఆంద్రి బ్రిడ్జి వద్ద నీరు నిలవకుండా రెండు రోజుల్లో మున్సిపల్ ఆర్ అండ్ బి మరియు రైల్వే అధికారులు పరిశీలించి.ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూస్తామని పేర్కొన్నారు. ఈ పరిశీలనలో పట్టణ సీఐ శేఖర్ బాబు, నాయకులు బిల్లు చెంచురామయ్య ,రహీం, వెంకటేశ్వరరాజు ,శివకుమార్ ,తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక రద్దు : అసిస్టెంట్ కమిషనర్



**చిత్తూరుకార్పొరేషన్ మేజర్‌న్యూస్ :** ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక వినతుల స్వీకరణ కార్యక్రమాన్ని నగర పాలక కార్యాలయంలో ఈనెల 10వ తేదీన మంగళవారం నిర్వహించనున్నట్లు సహాయ కమిషనర్ ఎ.ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. "పీజీ ఆర్ఎస్" వినతుల స్వీకరణ కార్యక్రమం జిల్లా కలెక్టర్ వారి కార్యాలయంలో మంగళవారం నిర్వహిస్తున్నందున నగర పాలక కార్యాలయంలోనూ అదే రోజు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ విషయాన్ని నగర ప్రజలు గమనించాలన్నారు.

## కాణిపాకం ఆలయానికి టాటాఏసి వాహనం పంపిణీ

**ఐరాల, మేజర్‌న్యూస్:** శ్రీ కాణిపాకం వినాయకస్వామి వారి దేవస్థానం నిత్య అన్నదానానికి కూరగాయలు అందజేయుటకు వాహనము (టాటాయోధ) మరియు సుమారు 2.5 టన్నులు వివిధ రకాల కూరగాయలు సుమారు 12 లక్షల రూపాయలు విలువగల వాహనాన్ని దేవస్థానం నిత్య అన్నదానానికి పలమనేరుకు చెందిన శ్రీవారి సేవకులు రవీంద్రారెడ్డి, మోహన్ రెడ్డి, జైల్ సింగ్, వారి మిత్ర బృందం స్థానిక సైదులు సభ్యులు డాక్టర్ కలికిరి మురళీమోహన్, దేవస్థానం ఈ.వో గురు ప్రసాద్‌కి తాళాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ చైర్మన్ మణి నాయుడు, అన్నదానం ఏఈఓ ధనుంజయ, సూపర్డెంట్లు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## మూడు కిలోల గంజాయి పట్టివేత : ఒకరి అరెస్టు



**వెంకటగిరి, మేజర్‌న్యూస్:** పోలీస్ స్టేషన్‌లో సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఏ.వి రమణ విలేకర్ల సమావేశం ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శనివారం రాత్రి 11.30గంటలకు ఒరిస్సా నుండి గంజాయి కొనుగోలు చేసి వెంకట గిరి రైల్వే స్టేషన్‌లో దిగి వారి ఊరిలో అమ్ముకొనుటకు తిరుపతి వెళ్ళడానికి ఆటోలో బస్టాండ్ వెళ్ళడానికి వేచి ఉండగా జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు ఆదేశాలు మేరకు వెంకటగిరి సర్కిల్ ఇన్‌స్పెక్టర్, సిబ్బంది కలిసి నిందితుడిని చాకచక్యంగా పట్టుకున్నారు. అతని వద్ద నుండి 3 కిలోల గంజాయి, ఒక సెల్‌ఫోన్ స్వాధీనం చేసుకున్నారు. నిందితుడు గోపినాథ్ నరసింహారాజు అని, అతనిది బెంగళూరు అని అధికారులు తెలిపారు. సర్కిల్ ఇన్‌స్పెక్టర్ మాట్లాడుతూ ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలు చేస్తే కఠినంగా శిక్షిస్తాం అని తెలిపారు.

## ఘనంగా చవితి వేడుకలు



**తిరుపతిఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** వినాయక చవితి సందర్భంగా నగరంలో ఘనంగా చవితి వేడుకలు జనసేన నాయకులు నిర్వహించారు. రాజేష్ యాదవ్ ఆధ్వర్యంలో విష్ణు నివాసం వద్ద ఏర్పాటుచేసిన విగ్రహానికి శనివారం కిరణ్ రాయల్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు. అలాగే 17వ వార్డులో మనోజ్, 12వ వార్డులో అనంత వీధి కేశవాయనగుంట ఎంఆర్ పల్లి రైల్వే కాలనీ లక్ష్మీపురం తో పాటు నగరంలోని వివిధ ప్రాంతాలలో ఏర్పాటుచేసిన వినాయక విగ్రహాలకు కిరణ్ రాయల్ పాల్గొని జనసైనికులతో ప్రత్యేక పూజలు నిర్వహించారు.



రెండో పట్టణ పోలీస్ స్టేషన్ సిబ్బందికి దిశా నిర్దేశం చేస్తున్న సీఐ నెట్టికంటయ్య

# రక్షక భటులకైనా హెల్మెట్ తప్పనిసరి

### - రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ సీఐ నెట్టి కంటయ్య

**చిత్తూరు క్రైమ్, మేజర్‌న్యూస్:** రక్షక భటులకైన హెల్మెట్ తప్పనిసరి అని రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ సీఐ నెట్టికంటయ్య పేర్కొన్నారు. ఆదివారం ఏర్పాటు మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ చిత్తూరు జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు ఆదేశానుసారం జిల్లా వ్యాప్తంగా ద్విచక్ర వాహనదారులు హెల్మెట్‌ను ధరించాలని తెలిపారు. గత కొంత కాలంగా ప్రమాద ఘటనలలో అనేకమంది ద్విచక్ర వాహనదారులు ప్రాణాలను కోల్పోవడం జరిగిందని, ఇందుకు సంబంధించి దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు నూతన వాహన చట్టాలను ప్రవేశపెట్టినప్పటికీ, ప్రజలలో మార్పు అంతంత మాత్రంగా ఉండడంతో, పోలీసులే మార్గదర్శకంగా ఉండాలని రెండవ పట్టణ సీఐ నెట్టికంటయ్య తన పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహించే సిబ్బంది ద్విచక్ర వాహనాలు నడిపే సమయంలో హెల్మెట్ తప్పనిసరిగా ఉపయోగించాలని సూచించారు.

# సాగరమాల నిర్మాణంలో ఎన్‌హెచ్ అధికారుల నిర్లక్ష్యం

### - అపుడే గుంటలు



**గూడూరు, మేజర్‌న్యూస్:** 16వ నంబరు జాతీయ రహదారి నుంచి కృష్ణపట్నం పోర్టుకు నిర్మిస్తున్న ప్రతిష్టాత్మక రహదారికి ఎన్‌హెచ్ అధికారుల నిర్లక్ష్యం శాపంగా మారుతోంది. ఇప్పటికే వరగలి సమీపం నుంచి నాంచారంపేట జోడు చెరువుల వరకు రెండు వరుసల రహదారి నిర్మాణం పూర్తి చేశారు. వారం రోజులుగా ఆ రహదారిపై వామనాల రాక పోకలకు వెసులుబాటు కల్పించి రెండవ మార్గంలో పనులు ప్రారంభించారు. అయితే వారం రోజులకే రహదారిపై గుంటలు ఏర్పడుతుండడంతో మండల ప్రజలు అధికారుల నిర్వహంపై విమర్శలు వ్యక్తం చేస్తున్నారు. రహదారి నిర్మాణం చేస్తున్న గుత్తేదారు కారణంగా మండల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మండ లప్రధాన రహదారి గ్తుదారు సంస్థ వామనాల కారణంగా చిద్రమైతున్నా కనీస మరమ్మతులు కూడ చేయకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రహదారి నిర్మాణం పర్యవేక్షణ చేస్తున్నజాతీయ రహదారుల సంస్థ అధికారులు సైతం మండల ప్రజల ఇక్కట్లు పట్టించు కోకుండా గుత్తేదారు మామూళ్లతో నిర్లక్ష్యంగా చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నట్లు ఆరోపిస్తున్నారు. ఈ నిర్లక్ష్యమే ప్రధాన రహదారి నిర్మణంలో కూడ నాసిరకంగా చేస్తున్నా పట్టించు కోవడం లేదని విమర్శిస్తున్నారు. ఈ రహదారి నిర్మాణంలో పాలిచర్లవారిపాళెం, నాంచారంపేట, చేడిమాల గ్రామాల ప్రజల ఆందోళనలు కూడ పట్టించు కోకుండా జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ అధికారులు నిర్మాణాలు చేస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. ఇకనైనా అధికారులు రహదారి నిర్మాణంలో నాసిరకం పనులకు చెక్ పెట్టి ప్రమాణాల మేరకు పనులు జరిగేలా చూడాల్సి ఉంది.

## డ్రైనేజీ కాలువలు నిర్మించారు.. పైన మూతలు మరిచారు



**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** కార్వేటినగరం మేజర్ పంచాయతీ పరిధిలో ఉన్న పద్మ సరస్సు సమీపంలో ఉన్న గొల్ల ఇండ్లు వద్ద మూడు సంవత్సరాల క్రితం పంచాయతీరాజ్ అధికారులు మురికి కాలువలు నిర్మాణాన్ని చేపట్టారు. అయితే డ్రైనేజీ కాలువల పైన మూతలు లేకపోవడంతో పాటు మురికి నీరు కూడా కాలువలో ఉండడంతో దోమలు విపరీతంగా ఉండడంతో జ్వరాలతో బాధపడుతున్నారు. గత ప్రభుత్వంలో గొల్ల ఇండ్లు చెందినవారు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి గడప గడప కార్యక్రమంలో ఆ గ్రామాన్ని సందర్శించినప్పుడు 15 రోజు లోపల పైన మూతలు ఏర్పాటు చేయాలని పంచాయతీరాజ్ శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అయితే ఇంతవరకు మురికి కాలువలపై మూతలు ఏర్పాటు చేయలేదు. గత ఏడాది క్రితం డ్రైనేజీ కాలువలో ఒక వ్యక్తి పడిపోయి మృతి చెందారు. రెండు కోట్లతో మంచి నీటి ట్యాంకును నిర్మాణం పూర్తి చేశారు ఇంతవరకు సంవత్సరాలు గడుస్తున్న ట్యాంకు పైప్ లైన్ ఏర్పాటు చేయలేదు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి డ్రైనేజీ కాలువలపై మూతలు ఏర్పాటు చేసి మురికి కాలంలో శుభ్రం చేయాలన్నారు, త్రాగునీటి ట్యాంకు పైపులు కనెక్షన్ ఇచ్చి త్రాగునీరు ఇప్పించాలని గ్రామస్తులు కోరుతున్నారు. డ్రైనేజీలో మూతలు లేక దోమలు విపరీతంగా పెరిగి జ్వరం పడి ఉన్నారు.

## మట్టి వినాయక ప్రతిమలను పూజించాలి



**కుప్పం, మేజర్ న్యూస్:** పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి వినాయక ప్రతిమలను పూజించాల్సిన అవసరముందని డా. ఎ.మహేష్ తెలిపారు. పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పిస్తూ దేవుడి పేరుతో పర్యావరణం కలుషితం కాకుండా ఉండాలనే ఉద్దేశంతో కుప్పం లయన్స్ క్లబ్ వారు మట్టితో తయారు చేసిన వినాయక ప్రతిమలను కుప్పం ప్రజలకు వితరణ చేశారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అడ్వైసర్ డా.ఎ.మహేష్ మాట్లాడుతూ ప్యారిస్ ఆఫ్ ప్లాస్టర్‌తో తయారు చేసిన విగ్రహాలను కాకుండా మట్టితో తయారు చేసిన విగ్రహాలను పూజించాలని తెలిపారు.ఈ మధ్య కాలంలో వినాయక చవితి ఉత్సవాలు ఎంతో వైభవంగా యువత నిర్వహిస్తున్నరాని కానీ అందువల్ల పర్యావరణానికి ఎంతగానో హాని కలిగిస్తున్నాయని తెలిపారు.కొంత మంది యువత ఈ మధ్య కాలంలో వీటిపై అవగాహన కల్పిస్తూ మట్టి గణపతి విగ్రహాలను ఏర్పాటు చేస్తూ అవగాహన కల్పిస్తూ ఉన్నారు అని అటువంటి వారిని ఆదర్శంగా తీసుకొని మరింత మంది ముందుకు రావాలని ఆయన కోరారు. లయన్స్ క్లబ్ తరపున కుప్పం మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస రావు, టి.డి. పి ఇన్చార్జి పి.ఎస్.మునిరత్నంకు వినాయక ప్రతిమలను అందించి కుప్పం ప్రజలకు లయన్స్ క్లబ్ తరుపున ప్రతి ఒక్కరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు సోము, కార్యదర్శి సెంథిల్, పి.జి.సెల్వం, కోశాధికారి చరణ్, సభ్యులు సత్యేంద్రా శేఖర్, శివ, కృష్ణమూర్తి, లక్ష్మీనారాయణ, సుబ్రమణ్యం, లెనిన్, ధీరజ్, పలువురు పాల్గొన్నారు.

## వినాయక చవితి వేడుకల్లో పాల్గొన్న ఆమ్ ఆద్మీ పార్టీ అధ్యక్షులు



**తిరుపతి రూరల్. మేజర్ న్యూస్:** నాలో నేను రథసారధి (ఎన్ఎన్ఆర్) వెల్ఫేర్ అసోసియేషన్ ట్రావెల్స్ వ్యవస్థాపకులు నీరుగట్టు వెంకటరమణ , కార్యవర్గం సభ్యులతో శనివారం కలిసి తిరుపతి మున్సిపల్ పార్కు వద్ద ఏర్పాటు చేసిన వినాయక చవితి పూజా కార్యక్రమంలో ఆమ్ ఆద్మీ పార్టీ తిరుపతి జిల్లా అధ్యక్షులు నీరుగట్టు నగేష్ పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినాయక చవితి వేడుకలలో భాగంగా ట్రావెల్స్ యాజమాన్యాలు, డ్రైవర్స్ కలిసి సంయుక్తంగా వినాయక చవితి పండుగ చేసుకోవడం ఐక్యతకు చిహ్నం అని కొనియాడారు.డ్రైవర్స్ కు అలాగే వాహన యజమానులకు ఎదురయ్యే సమస్యలపై అధికారులతో మాట్లాడి పరిష్కరించడానికి ఆమ్ ఆద్మీ పార్టీ అండగా ఉంటుందని తెలియజేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాలో నేను రథసారధి వెల్ఫేర్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు, ట్రావెల్స్ యజమానులు, డ్రైవర్ కార్మికులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఐక్య ఉద్యమాలకు శ్రీకారం చుట్టాలి



**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్ :** ఐక్య ఉద్యమాలకు శ్రీకారం చుట్టాలని కర్ణాటక రాష్ట్రం మాలూరు తాలూకా డి ఎస్ ఎస్ జిల్లా అధ్యక్షులు లక్కూర్ వెంకటేష్, బాబు, జూనియర్ గద్దర్ పిలుపునిచ్చారు. శనివారం పలమనేరు పట్టణంలోని జాతీయ మానవ హక్కుల సంఘం కార్యాలయంలో డి.సుబ్రహ్మణ్యం అధ్యక్షతన రెండు రాష్ట్రాల ప్రతినిధులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి రాష్ట్రాల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు రక్షణ లేకుండా పోతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలు, చిన్నారులపై అత్యాచారాలు ,హత్యలు జరుగుతున్నా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరించడం సిగ్గుచేటని ఘాటుగా విమర్శించారు. అనంతరం మానవ హక్కుల జిల్లా నాయకులు డి.వి .మునిరత్నం, కార్యదర్శి మణి, శివన్న, పార్థసారథి గుర్రం సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ పలమనేరు నియోజకవర్గంలో మానవ హక్కుల తరఫున చేస్తున్న పోరాటాలను చూసి ఆకర్షితులైన కర్ణాటక నాయకులు వచ్చి సంఘీభావం తెలిపి ఉమ్మడి పోరాటానికి కలిసి రావడం సంతోషమన్నారు. ఈ కార్యక్రమంలో వినోద్ కుమార్, ఆనంద, రమణ, సయ్యద్ పీర్ తదితరులు పాల్గొన్నారు.

## వినాయక ఉత్సవాల్లో పాల్గొన్న 786 రఫీ



**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** మున్సిపల్ పరిధిలోని చంద్రబాబు నాయుడు కాలనీ, ఆర్ముగం నగర్, ఎల్ఏసాగరం పెద్ద బీడీ కాలనీలలో వినాయక చవితి సందర్భంగా ఏర్పాటుచేసిన పలు వినాయక మండపాలలో పాల్గొని అక్కడ యువకులతో, కమిటీ సభ్యులతో కలిసి పూజా కార్యక్రమాలు పాల్గొన్నా నాయుడుపేట మున్సిపల్ వైస్ చైర్మన్ 786 రఫీ, ఈ సందర్భంగా రఫీని అక్కడ కమిటీ సభ్యులను శాలువాతో సత్కరించి తీర్థ ప్రసాదాలను అందించారు. ఈ కార్యక్రమంలో శ్రావణ్, వెంకీ ఖాదర్బాషా, తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా ద్రౌపదీదేవి పట్టాభిషేకం



**పుత్తూరు, మేజర్‌న్యూస్:** పట్టణంలోని శ్రీ ద్రౌపది దేవి సమేత శ్రీ ధర్మరాజుల దేవస్థానం నందు అంగరంగ వైభవంగా తిరుణాల నిర్వహణ అనంతరం శ్రీ ద్రౌపదీ దేవి అమ్మవారికి ఆదివారం సాయంత్రం ఘనంగా పట్టాభిషేక కార్యక్రమం నిర్వహించారు. అనంతరం అశ్వ వాహనంపై అమ్మవారిని తిరువీధులలో ఊరేగించారు. ఈ కార్యక్రమానికి ఉభయదారులుగా రాచపాలెం వాస్తవ్యులు ప్రముఖ శల్య వైద్యులు ప్రకాష్ రాజు కుటుంబ సభ్యులు నిర్వహించారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మానవత్వానికి నిలువెత్తు నిదర్శనం రాజనేని రామానాయుడు ట్రస్ట్



**చిల్లకూరు మేజర్‌న్యూస్:** మండలంలోని చేడిమాల గ్రామంలో రాజనేని రామానాయుడు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విజయ వాడలోని వరద బాధితులకు పలు రకాలైన సరుకులు, వస్తు సామగ్రి అందజేశారు. ప్రతి నిత్యం ఎంతో మంది నిరుపేదలకు విద్య,వైద్యం,ఆరోగ్య అవసరాలను తీరుస్తూ వారి సంతోషాన్ని చూసి మురిసిపోయే చల్లటి మనసున్న మహారాజు రాజనేని రామానాయుడు చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షుడు రాజనేని శ్రీనివాసుల నాయుడు.సంతోషం అనేది ధనంలో కాదు,పేదవారికి సాయం చేయడంలో ఉందని ప్రతి నిత్యం వారి సంతోషం కోసం పరితపించే గొప్ప వ్యక్తిత్వం కలిగి, పేదల పాలిట ప్రత్యక్ష దైవంగా చెప్పవచ్చు.స్వంత గ్రామం, మండలం, జిల్లా, రాష్ట్రంలోనే కాదు,ఇతర రాష్ట్రాల్లో కూడా రాజనేని రామానాయుడు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చిరస్థాయిగా నిలిచిపోయే అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించారు.విజయవాడలోని వరద ప్రభావిత ప్రాంతాల్లో ఎనిమిది వందల కుటుంబాలకు,సుమారు పది లక్షల రూపాయల విలువచేసే 15 రకాల నిత్యావసర వస్తువులను, బెడ్ షీట్లను రెండు రోజులపాటు ఆయనే స్వయంగా ఇంటింటికి తిరిగి అందించిన రాజనేని రామానాయుడు చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధినేత రాజనేని శ్రీనివాసులు నాయుడి సేవా తర్పణం ఆయనకే స్వంతం అని చెప్పవచ్చు. మానవత్వానికి నిలువెత్తు నిదర్శనం, ప్రతి నిత్యం ఎంతోమంది నిరుపేదల విద్య, వైద్యం, ఆరోగ్య అవసరాలను తీరుస్తూ వారి సంతోషాన్ని చూసి మురిసిపోయే చల్లటి మనస్సు కలిగిన రాజనేని శ్రీనివాసులునాయుడు, విజయవాడలోని కొన్ని ప్రాంతాల్లో వరద కారణంగా జలమయమై బయటకు రాలేని పరిస్థితిలో ఉన్న వారిని ఆదుకునేందుకు రాజ నేని రామానాయుడు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఎనిమిది వందల కుటుంబాలకు,10 లక్షల రూపాయల విలువ చేసే 15 రకాల నిత్యవసరం సరుకులను, బెడ్ షీట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. విజయవాడలో ఈనెల 1వ తేదీ నుండి నాలుగు రోజులపాటు కురిసిన భారీ వర్షాల కారణంగా ఆ ప్రాంతంలో ఉన్న బుడమేరు పొంగడంతో స్థానిక ప్రాంతాలు జలమయమయ్యాయి. నేటితో వారం రోజులపాటు అక్కడ ప్రజలు నీటిలోనే ఉన్న పరిస్థితి నెలకొంది. తినడానికి తిండి, తాగడానికి నీరు లేని పరిస్థితుల్లో ఉన్న వారిని ఆదుకునేందుకు రాజనేని రామానాయుడు చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధినేత రాజనేని శ్రీనివాసులు నాయుడు, శిరీషాలు, విజయవాడకు చేరుకొని రెండు రోజులపాటు అక్కడే ఉండి వరద బాధితులకు అవసరమయ్యే ఎనిమిది వందల కుటుంబాలకు, సుమారు పది లక్షల రూపాయలు విలువచేసే, 15 రకాల నిత్యవసర వస్తువులను, బెడ్ షీట్లను నాలుగు ట్రాక్టర్ల ద్వారా వరద ప్రభావిత ప్రాంతాలైన చిట్టి నగర్, నున్న, కండ్రిగ, సింగ్ నగర్, భవానిపురం లోని ప్రజలకు అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు నాయుడు మాట్లాడుతూ...ఆపదలో ఉన్న ప్రజలను ఆదుకోవడమే రాజనేని రామానాయుడు చారిటబుల్ ట్రస్ట్ యొక్క ముఖ్య లక్ష్యం అని, విజయవాడలో వరదల కారణంగా అనేక ప్రాంతాలు జలమయ మయ్యాయని, వారం రోజులపాటు వారు నీటిలోనే ఉంటూ తినడానికి తిండి లేక అవస్థలు పడుతున్నారని, వారిని ఆదుని, వారి ఆకలి తీర్చడం కోసమేకోసమే రాజనేని చేయూత కార్యక్రమంలో ద్వారా ప్రజలకు 15 రకాల నిత్యవసర సరుకులను అందజేయడం జరిగిందని, ఆపదలో ఉన్న ప్రజలను ఆదుకునేందుకు మా ట్రస్ట్ ఎప్పుడూ ముందుంటుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ కార్యదర్శి రామయ్య నాయుడు, కంపెనీ సెక్రటరీ వై.వి రావు తదితరులు పాల్గొన్నారు.


## సాగర్‌లో చవితి వేడుకలు..



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** కరకంబాడి మార్గంలోని వినాయక సాగర్లో వెలిసిన శ్రీసంకల్ప వరసిద్ధి వినాయక స్వామి ఆలయంలో వినాయక చవితి వేడుకలు, కన్నుల పండుగ జరిగాయి. ఆలయ చైర్మన్ కొండే చెంగారెడ్డి, అర్చకులు సురేష్ స్వామి ఆధ్వర్యంలో ఉదయం నాలుగు గంటలకు స్వామివారికి పంచామృతాలతో అభిషేకాలు శాస్త్రోక్తకంగా నిర్వహించి స్వామివారిని పట్టు వస్త్రాలు సుగంధ పరిమళ పుష్పాలతో శోభాయమానంగా అలంకరించి స్వామివారికి ఎంతో ఇష్టమైన లడ్డూలు, కుడుములు, పాయసం వడలు నైవేద్యంగా సమర్పించారు. అనంతరం భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. ఆలయం ఎదుట అన్నదాన కార్యక్రమాలను చేపట్టారు. ఈ కార్యక్రమంలో పురోహితుడు సురేష్ స్వామి, కమిటీ సభ్యులు గుండాల గోపీనాథ్ ,డిపి ఆనంద్, తొండమునాటి సుబ్రహ్మణ్యం రెడ్డి, మురళి, రాజశేఖర్ రెడ్డి, చంద్రబాబు నాయుడు, వాసు, పనిభూషణ రెడ్డి పాల్గొన్నారు. సభ్యులను శాలువాతో సత్కరించి తీర్థ ప్రసాదాలను అందించారు.. ఈ కార్యక్రమంలో శ్రావణ్, వెంకీ ఖాదర్బాషా, తదితరులు పాల్గొన్నారు.

## వెలివృత్తులు ఎన్ని ఉన్న కులవృత్తికి సాటి రాదు గువ్వల చెన్న

**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** వెలి వృత్తులు ఎన్ని ఉన్నా కులవృత్తికి సాటి రావు రా గువ్వల చెన్న



"అన్న నానుడిని తూచా తప్పక నిరూపిస్తున్న ఓ విశ్రాంత పోలీసు అధికారి. కులవృత్తులు చారిత్రక గర్భంలో కలిసిపోతున్న నేటి కాలంలో రామచంద్రాపురం మండలం కమ్మపల్లి గ్రామానికి చెందిన విశ్రాంత పోలీసు సబ్ ఇన్స్పెక్టర్ ఆముదాల త్యాగరాజ శెట్టి తమ కులవృత్తి అయిన కుమ్మరి వృత్తిని వదిలిపెట్టకుండా తన కుటుంబ సభ్యులతో కలిసి పర్యావరణ పరిరక్షణలో భాగంగా శనివారం మట్టితో వినాయక ప్రతిమలను చేసి అందరికీ అందించడం ఎంతో ప్రశంసనీయం. అన్నకు తగ్గ తమ్ముడిగా ఆయన తమ్ముడు అమర్ రాజా ఫ్యాక్టరీలో చిరుద్యోగి గా ఉంటూ తను కులవృత్తిని వదులుకోకుండా అన్నతో కలిసి తిరుపతి బైరాగి పట్టెడలో మట్టి వినాయక ప్రతిమలను తయారుచేసి అందరికీ అందిస్తూ ఆదర్శంగా నిలిచారు.త్యాగరాజ శెట్టి మట్టి వినాయక బొమ్మల తయారీలో తమ్ముడుకి సహాయ సహకారాలు అందిస్తూ తమ శాలివాహన కులవృత్తిని అందరికీ ఆదర్శంగా నిలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ పూర్వీకుల నుంచి కులవృత్తి చేసి జీవనం సాగించేవారమని అన్నారు.

## కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడిగా బాల గురవంబాబు



**తిరుపతి ప్రెస్‌క్లబ్, మేజర్ న్యూస్:** జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు(డిసిసి)గా ఎన్నుకోబడిన బాల గురవంబాబు హర్షనీయుడని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిరంజీవి, భాస్కర్,నాని, దాము,వెంకటేష్,వేలు రెడ్డి,తిరుమల,షణ్ముగం,మణి తదితరులు తిరుపతి కొనియాడారు. ఆదివారం స్థానిక ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ..బాల గురవంబాబు చేస్తున్న సమాజ సేవను,అలాగే పార్టీ బలోపేతం కోసం చేస్తున్న కృషిని గుర్తించిన ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ అధిష్టానం సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే మరియు ఏపీ రాష్ట్ర పిసిసి అధ్యక్షురాలు షర్మిల రెడ్డి లు పదవిని కట్టబెట్టారని కొనియాడారు. అనంతరం ఎన్నికైన తిరుపతి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడిని గజమాలతో వీరు సత్కరించారు.అనంతరం జిల్లా కాంగ్రెస్ నూతన అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన బాల గురవంబాబు మాట్లాడుతూ..కాంగ్రెస్ అధిష్టానం ఇచ్చిన పదవికి కళంకం రానివ్వకుండా బాధ్యతలు నెరవేరుస్తూ,కాంగ్రెస్ బలోపేతానికి అహర్నిశలు కృషి చేస్తానని ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్‌లో ప్రమాణం చేశారు.

## ఎస్ఐని కలిసిన టీడీపీ మండల నాయకులు




**ఓజిలి, మేజర్ న్యూస్:** నూతనంగా విధుల్లో చేరిన ఓజిలి ఎస్ఐ కె. స్వప్నని తిరుపతి పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ గుంటమడుగు కార్తీక్ రాజు, ఆరిమేనుపాడు తెలుగుదేశం పార్టీ నాయకులు గ్రామ కమిటీ అధ్యక్షులు మల్లికార్జున రాజు ఆదివారం కలిసి అభినందనలు తెలియజేశారు. అనంతరం ఎస్ఐని శాలువా, పూలమాలతో సత్కరించారు. ఈసందర్భంగా అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజలకు సేవలు అందించాలని కోరారు.పేదవారికి, సామాన్య ప్రజలకు పోలిస్ స్టేషన్‌లో న్యాయం జరిగేలా చూడాలని కోరారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ పేద ప్రజలకు న్యాయం జరిగేలా చూడాలని కోరారు. అప్పుడే పోలీసు వ్యవస్థ మీద ప్రజలకు గౌరవం పెరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఆయన వెంట తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తాళమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు



**గూడూరురూరల్ మేజర్‌న్యూస్:** పట్టణ శివారులో వెలసిన గ్రామదేవత శ్రీ తాళమ్మ ఆలయంలో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. నూతనంగా నిర్మించిన గంగాభవాని ఆలయంలో కూడా భక్తులు విరివిగా పాల్గొని పూజా కార్యక్రమాలను నిర్వహించారు. గూడూరు పట్టణ, పరిసర ప్రాంతాల నుండి భక్తులు విరివిగా పాల్గొని గ్రామదేవత శ్రీ తాళమ్మకి పొంగళ్ళు పెట్టి పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. పూజారి భక్తులకు తీర్థ ప్రసాదాల అందించి పూజలు చేయించారు. ఈ సందర్భంగా అన్నదానం నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాలలో దేవస్థాన కమిటీ చైర్మన్ చిట్టెం శ్రీనివాసులు గౌడ్‌తో పాటు, ఆలయ కమిటీ నిర్వాహకులు, పుర ప్రముఖులు పాల్గొన్నారు.

## నేడు మీకోసం - ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

**తిరుపతి, మేజర్‌న్యూస్:** విజయవాడ వరద ముంపు సహాయక చర్యల్లో కమిషనర్‌తో పాటు కొంతమంది ముఖ్య అధికారులు విధులు నిర్వహిస్తున్నారు. అలాగే సోమవారం తిరుపతి నగరంలో సామూహిక నిమజ్జన కార్యక్రమం ఉన్నందున కొంతమంది అధికారులు అక్కడ విధుల్లో ఉన్నారు. అయినా ప్రజా సమస్యల పరిష్కారం కొరకు అందుబాటులో ఉన్న అధికారులతో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమం నిర్వహిస్తున్నామని, ఈ సోమవారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు అదనపు కమిషనర్ వారు అర్జీలు స్వీకరిస్తారు. కావున ప్రజలు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ ఎన్.మౌర్య తెలిపారు. అర్జీదారులు వినతిపత్రంతో పాటు ఆధార్ కార్డు జతపరిచి, పనిచేయు ఫోన్ నంబర్లను పొందుపర్చాలని కమిషనర్ తెలిపారు.

## వాడవాడల వినాయక చవితి వేడుకలు



**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** మండలంలో శనివారం వినాయక చతుర్థి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉదయం అన్ని గ్రామాల్లో యువత వినాయక మండపాలు ఏర్పాటు చేశారు. పచ్చటి తోరణాల కట్టి వినాయక విగ్రహాలను ఏర్పాటు చేశారు. ఈ విగ్రహాలకు వివిధ రకాలైన పండ్లు పూలు రంగురంగుల విద్యుత్ దీపాలు ఏర్పాటు చేసి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు వేదమంత్రాలు నడుమ వినాయకునికి అభిషేకాలు నిర్వహించారు.అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదల పంపిణీ చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో గ్రామాల పరిధిలో ఉన్న ఇళ్లలో వినాయకుని ఏర్పాటు చేసుకొని పలువురు వినాయక వ్రత కల్పాన్ని జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో వివిధ రకాల పిండి వంటలు తదితరాలు తయారు చేసి నైవేద్యం పెట్టారు. భక్తులు ఎంత భక్తిశ్రద్ధలతో గ్రామాల్లోని వీధుల్లో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాలను దర్శించి పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించారు. పిల్లల కేరింతల మధ్య సాయంత్రం బోలో గణేష్ మహారాజ్‌కి జై అంటూ నినాదాలు చేస్తూ బ్యాండ్ వాయిద్యాలతో టపాకాయలు పేలుస్తూ పలు విగ్రహాలను నిమజ్జనం చేశారు. యూత్ సభ్యులు పాల్గొన్నారు స్థానిక పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

## జనసేన ఆధ్వర్యంలో వీల్ చైర్ వితరణ



**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** మండలంలోని గాదంకి పంచాయతీ చంద్రయ్య అనారోగ్యంతో బాధపడుతూ నడవలేని పరిస్థితుల్లో ఉన్న అతనికి జనసేన పార్టీ నియోజకవర్గ బాధ్యులు యుగంధర్ ఆధ్వర్యంలో వీల్ చైర్, వితరణగా అందజేశారు. కార్వేటి నగరం మేజర్ పంచాయతీ తూర్పు అరుంధతివాడ చెందిన మునివేలు అనారోగ్యంతో మృతి చెందడంతో వారు మృతదేహానికి నివాళులర్పించారు. ముక్కరవానిపల్లి పంచాయతీ మాజీ ఎంపీటీసీ సభ్యులు మనీ మృతి చెందడంతో మృతదేహాన్ని కూడా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం మీడియా కోఆర్డినేటర్ చంద్రమౌళి, జిల్లా సంయుక్త కార్యదర్శి రాఘవ, కార్వేటి నగరం మండల బూత్ కన్వీనర్ సురేష్ రెడ్డి, కార్వేటినగరం టౌన్ ప్రెసిడెంట్ రాజేష్, జిల్లా కార్యక్రమ కమిటీ సభ్యులు బాను చంద్ర రెడ్డి, జనసేన నాయకులు లోకనాథ రెడ్డి, జనసైనికులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచిత అన్నదానం ప్రారంభం




**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం నుండి శ్రీకాళహస్తి ఏరియా హాస్పిటల్‌లో ఉన్న రోగులు సహాయకులకు నేటి నుంచి శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం నుంచి ఉచిత అన్నదాన ప్రసాదం కార్యక్రమాన్ని శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి సతీమణి బొజ్జల రిషిత రెడ్డి ఆదివారం ఉచిత అన్నదాన ప్రసాదం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం డిప్యూటీ ఈవో ఎన్ ఆర్ కృష్ణారెడ్డి. సూపరెంటెంట్ విజయ సారథి. ఆలయ అధికారులు. సిబ్బంది ఏరియా హాస్పిటల్ సూపరెంటెంట్ డాక్టర్ విజయలక్ష్మి పాల్గొన్నారు.

## కొత్త కండ్రిగలో పెట్రోల్ బంకు ప్రారంభం



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** తొట్టంబేడు మండలం చిట్టత్తూరు పంచాయతీ కొత్త కండిగ గ్రామంలో చిర్ర మస్తానయ్య, శైలజ నూతనంగా ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంకును ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి. బిజెపి నేత కోలా ఆనంద్ నియోజకవర్గం ప్రముఖులు ఆదివారం ఉదయం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో చుట్టుపక్కల రైతులు రాజకీయ నాయకులు హాజరయ్యారు.

## బీసీ కులగణన చేపట్టాలి: వినాయక స్వామికి బీసీ విద్యార్థి విభాగం వినతి



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** సుదీర్ఘ కాలంగా కులగణనపై బీసీలు పోరాటం చేస్తున్నారని, తక్షణమే రాష్ట్రంలో బీసీల కులగణనను చేపట్టాలని ఆంధ్రప్రదేశ్ బీసీ విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్.ఉప్పర.నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. కులగణన చేపట్టేందుకు పాలకులకు బుద్ధిని ప్రసాదించాలని ఆదివారం శ్రీవెంకటేశ్వర పశు వైద్య కళాశాలలో ఏర్పాటుచేసిన వినాయక విగ్రహానికి బీసీ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ బీసీ కులగణనకు అనేక పోరాటాలు చేసిన ప్రభుత్వాలు పట్టించుకున్న పాపాన పోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో బీసీ కులగణన చేసి అత్యంత వెనుకబడిన బీసీ కులాల అభివృద్ధికి అండగా నిలవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కుల గణనలో జిల్లాల వారీగా ఏ జిల్లాలో ఏ కులస్తులు ఉన్నారో తెలియజేయాలన్నారు. కులాల వారీగా బీసీలు ఎంతమందిని ఉన్నారో తెల్పి చెప్పాలని డిమాండ్ చేశారు. అలాగే బీసీ హాస్టల్స్ కి శాశ్వత భవనాలు నిర్మించి విద్యార్థులకు మెస్ కాస్మోటిక్ చార్జెస్ పెంచే విధంగా పాలకుల బుద్ధి మారి బీసీలకు అండగా నిలిచేందుకు తోడ్పాటు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డాన్.ఏజరా, ఆదర్శ్, ఫిరోజ్, ఇతర విద్యార్థులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ లక్ష్యాలను మరింత విస్తృతంమే లక్ష్యం

**- నగర అధ్యక్షులుగా గౌడ పేరు చిట్టిబాబు**



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** 100 ఏళ్ల చరిత్ర కలిగిన కాంగ్రెస్ లక్ష్యాలను ప్రజలకు తీసుకెళ్లడమే లక్ష్యంగా కృషి చేస్తానని నగర అధ్యక్షుడు గౌడ్ పేరు చిట్టిబాబు తెలిపారు. ఏఐసిసి ప్రధాన కార్యదర్శి కే సి వేణుగోపాల్ తిరుపతి కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షుడుగా గౌడ పేరు చిట్టిబాబును నియమిస్తూ ఆదివారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా నగర అధ్యక్షుడు గౌడ పేరు చిట్టిబాబు మాట్లాడుతూ అధ్యక్షురాలు వైయస్ షర్మిలా రెడ్డి సూచనలు మేరకు బూత్ స్థాయి నుంచి మండల స్థాయి వరకు పార్టీ బలోపేతానికి శక్తివం తం లేకుండా కృషి చేస్తానని తెలియజేశారు. పార్టీ నాయకులను కార్య కర్తల అందరి సహాయ సహకారాల సమన్వయంతో పనిచే స్తానని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలు ఎదుర్కొం టున్న సమస్యలు పరిష్కారానికి తనవంతుగా పోరాటం చేసి వాటిని పరిష్కారానికి కృషి చేస్తానని స్పష్టం చేశారు. నగర అధ్యక్షుడుగా తనకు అవకాశం కల్పించిన పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, జాతీయ నాయకురాలు సోనియా గాంధీ, జాతీయ నాయకులు రాహుల్ గాంధీ, ఏ సి సి ప్రధాన కార్యదర్శి కేసి వేణుగోపాల్ పిసిసి అధ్యక్షురాలు వైయస్ షర్మిల రెడ్డికి తనకు అవకాశం కల్పించిన ప్రతి ఒక్కరికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

## వైభవంగా వినాయక చవితి వేడుకలు



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని శనివారం మండలంలో పలు గ్రామాల్లో వినాయక చవితి ఉత్సవాలను అత్యంత వైభవంగా జరుపుకున్నారు. సి ఆర్ కండ్రిగ గ్రామంలో వెలసి ఉన్న శ్రీ లక్ష్మీన రసింహస్వామి ఆలయంలో వినాయక చవితి ఉత్సవాలను అత్యంత వైభవంగా జరుపుకున్నారు. యువకులు ఎత్తయిన వినాయక విగ్రహాన్ని ప్రతిష్టించి పూజలు చేశారు. రాత్రులందు తిరుమల తిరుపతి దేవస్థానం వారిచేహరికథా కాలక్షేపం నిర్వహించారు. మండలంలోని పలు ఆలయాలు వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని ముస్తాబయ్యాయి. ప్రజలు భక్తిశ్రద్ధలతో వినాయక చవితి ఉత్సవాలను వైభవంగా జరుపుకున్నారు.

## విజయవాడ వరద బాధితులకు సహాయం

**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** సూళ్లూరుపేట ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ, సూళ్లూరుపేట నియోజకవర్గ ఇంచార్జి నెలవల సుబ్రహ్మణ్యం, నాయుడుపేట పట్టణంలోని తెలుగుదేశం పార్టీ తిరుపతి పార్లమెంట్ మహిళా ఉపాధ్యక్షురాలు చెంబేటి సుజాతమ్మ, తిరుపతి పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ టిడిపి దార్ల రాజేంద్ర, ఐటిడిపి సోషల్ మీడియా జడపల్లి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం విజయవాడలోని సెంట్రల్ నియోజకవర్గ ఎమ్మెల్యే బోండా ఉమా 56 డివిజన్ స్వింగ్నాయి వడ్డెర కాలనీలో మునక ప్రాంతాలు గుర్తించి ప్రజలకు మా వంతు సహాయంగా 500 దుప్పట్లు, 500 చీరలు ప్రతి ఇంటికి వెళ్లి ప్రతి అవ్వ తాతలకు దుప్పట్లు, చీరలు పంచారు. స్థానిక కౌన్సిలర్ సుధారాణి, ఆమె భర్త శీను స్థానిక పవన్ చక్రవర్తి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్టేట్ మహిళా కార్యదర్శి తుపాకుల కన్నెమ్మ నాయుడుపేట మండలం సంపూర్ణమ్మ పట్టణ తెలుగు యువత ప్రధాన కార్యదర్శి బత్తల దినేష్, యువ నాయకులు మావోదూరు అయ్యప్ప, జెడ్డా పవన్ కుమార్, బాబ్జి, చక్రి, మణికంఠ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.




## ఎమ్మెల్యే నాని పై తప్పుడు ప్రచారం చేస్తున్న వారిపైన చర్యలు తీసుకోండి

**- టిడిపి నాయకులు పోలీసులకు ఫిర్యాదు...**



**రామచంద్రపురం, మేజర్ న్యూస్:** చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని పై అసత్య ఆరోపణలు తగదని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మేకల తిరుమలరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోషల్ మీడియాలో ఎమ్మెల్యే పై తప్పుడు అవినీతి ఆరోపణలపై వాట్సప్ గ్రూపులో పెట్టిన అడ్మిన్‌లపై ఎస్ హెచ్ ఓ యోబు కు ఆదివారం ఫిర్యాదు చేశారు. తిరుపతి రూరల్ మండలంలో పంచాయితీ కార్యదర్శులు బదిలీపై చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని ముడుపులు తీసుకుంటున్నట్లు సాక్షి దినపత్రికలో ప్రచురించడం బాధాకరమన్నారు. ఆధారాలు లేని ఆరోపణలు చేస్తే టిడిపి కార్యకర్తలు సహించరని హెచ్చరించారు. ఎమ్మెల్యే పై అసత్య ఆరోపణలు చేస్తే తగిన మూల్యం చెల్లించాల్సి వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి చినబాబు, మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు జనార్దన్ చౌదరి, కోర హరి ప్రసాద్ నాయుడు, ముని రామిరెడ్డి, ధనుంజయ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అన్నదానంలో పాల్గొన్న జూలియన్ రాజు



**రేణిగుంట, మేజర్ న్యూస్:** శ్రీ అభయ వినాయక అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయకుడు ప్రతిమ ముందు ఆదివారం అన్నదానం చేశారు. ఐదు రోజుల పాటు జరిగే వినాయక చవితి మహోత్సవాల్లో భాగంగా ఆదివారం శ్రీ వినాయకుడి విగ్రహానికి రేణిగుంట లోని జీఎం స్ట్రీట్‌లో ప్రత్యేక పూజలు చేసి భక్తులకి అన్న ప్రసాదాన్ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ ముఖ్య సలహాదారులు జూలియన్ రాజు మాట్లాడుతూ గత 35 సంవత్సరాలుగా జీఎం స్ట్రీట్లో అభయ వినాయక అసోసియేషన్ ఆధ్వర్యంలో వినాయక చవితి ఉత్సవాలు నిర్వహిస్తున్నామని అన్నారు. 11వ తేదీ వైభవంగా వినాయకుడి ఊరేగింపు, నిమజ్జన కార్యక్రమాలు ఉంటాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు లక్ష్మణ్,కమిటీ సభ్యులు సుబ్బు, దినేష్, సుమన్,పవన్, కళ్యాణ్, ధనుంజయ్, గణేష్, ప్రదీప్, ముని, సుధ, గజ, హేమాద్రి తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ నిమజ్జన ఘాట్‌లో పటిష్ట భద్రత

**ఎలాంటి ఘటనకు తావులేకుండా గట్టి చర్యలు తీసుకుంటాం**

**జిల్లా ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు**



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** వినాయక చవితి ఉత్సవాలలో భాగంగా నేడు మూడవరోజు అయినందున అధిక సంఖ్యలో భక్తులు వినాయక ప్రతిమలతో భారీగా వినాయక సాగర్‌కు వచ్చి నిమజ్జనం చేసే సూచనలు ఉన్నందున ఆదిశగా పోలీస్ యంత్రాంగం గట్టి భద్రత ఏర్పాట్లతో పాటు బందోబస్తు నిర్వహిస్తుందని జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు అన్నారు. మంగళంరోడ్డులోని వినాయక సాగర్ నిమజ్జనం ప్రాంతాన్ని, జిల్లా ఎస్పి ఆదివారం వినాయక సాగర్ కమిటీ సభ్యులు, ఇతర శాఖల అధికారులు ఏర్పాట్లపై పరిశీలించి సమీక్షించారు. వినాయకసాగర్ చుట్టూ అవసరమైన చోట బారికేడ్లను ఏర్పాటు చేసి ప్రమాదాలు జరగకుండా నివారించేందుకు అన్ని చర్యలు చేపడుతున్నామన్నారు. ముఖ్యంగా ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపట్టి ముందుగానే పార్కింగ్ ప్రదేశాలను గుర్తించి అక్కడ సరైన సదుపాయాలు ఉండే విధంగా ఏర్పాటు చేసి పార్కింగ్ ప్రదేశాలకు వెళ్ళే మార్గాలను చూపే విధంగా సూచిక బోర్డులను ఏర్పాటు చేసి భక్తులకు ఎలాంటి ఇబ్బందికర వాతావరణం కలగ కుండా ఉండేలా చర్యలు తీసుకుంటామన్నారు. సాగర్ ఘాట్ పైన ఎలాంటి భారి వాహనాలకు అనుమతిలేదని గణేష్ నిమజ్జ నం ఏర్పాట్లు, భద్రతపై సమీక్ష సమీక్షించారు. గణనాథుని ఉత్సవాలు ఈసారి అత్యంత ప్రతిష్టాత్మ కంగా తీసుకొని ప్రభుత్వం ఘనంగా నిర్వహించే విధంగా ఏర్పాట్లు చేసిం దని ఉత్సవ కమిటీలకు ఇప్పటికే స్పష్టమైన నిబంధన అంశాలను సూచించామని, అందరూ సహకరించి ప్రశాంతమైన వాతావరణంలో నిమజ్జనం జరుపుకోవాలని ఆశిస్తున్నామన్నారు. మున్సిపల్, రెవెన్యూ, విద్యుత్ అగ్నిమాపక శాఖ అధికారులతో సమన్వయం ఏర్పరుచు కొని నిమజ్జనం సజావుగా జరిగే విధంగా చర్యలు చేపడు తున్నామన్నారు.



# ప్రశాంత వాతావరణంలో గణేష్ నిమజ్జనం : ఎమ్మెల్యే

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** తిరుపతి నగర పరిధిలో వైభవంగా వినాయక చవితి వేడుకలు నిర్వహించి ప్రశాంతత వాతావరణంలో గణేష్ నిమజ్జనం చేపట్టినట్లు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలిపారు. గణేష్ ప్రతిమలతో మండపాల్లోనూ, ఇళ్ళలో వినాయకుడు కొలువై పూజలు అందుకుంటున్నాడు. శనివారం ఎమ్మెల్యే ఆరణి నివాసం అంత ఏర్పాటు చేసిన ప్రత్యేక వినాయక విగ్రహానికి ఎమ్మెల్యే సతీమణి సత్యవతితో కలిసి వినాయక విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తుడ మాజీ ఛైర్మన్ ఎన్వీ ప్రసాద్ ఈ పూజల్లో పాల్గొన్నారు. అనంతరం ఎన్జీఓ కాలనీలో ఏర్పాటు చేసిన వినాయకుడి మండపంలో ఎమ్మెల్యే దంపతులు పూజలు నిర్వహించారు. అలాగే నగర పరిధిలోని పలు డివిజనల్లలో ఎన్డీఏ కూటమి నాయకులు తాము ఏర్పాటు చేసిన వినాయక మండపాలకు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులను ఆహ్వానించి పూజలు నిర్వహించారు. వినాయకునికి పూజలు నిర్వహించడంతో పాటు పలు చోట్ల అన్నదాన కార్యక్రమాలను మండపాల నిర్వహాకులు ఏర్పాటు చేయగా అన్నదానాన్ని స్వయంగా ఎమ్మెల్యే భక్తులు వడ్డించారు.

శనివారం సాయంత్రం గణనాథుని నిమజ్జన కీలక వేదికైన వినాయకసాగర్‌ను ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు సందర్శించారు. నగరవాసులు తమ కుటుంబ సభ్యులతో కలిసి ఇళ్ళలో ప్రతిష్టించిన వినాయక ప్రతిమలను సాగర్ లో నిమజ్జనం చేశారు. తిరుపతి వరసిద్ధి వినాయక మహోత్సవ కమిటీ కన్వీనర్ సామంచి శ్రీనివాస్ తో కలిసి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు వినాయకుని ప్రతిమలను నిమజ్జనం చేశారు. సోమవారం జరిగే నిమజ్జనం ప్రశాంతంగా జరిగేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు కోరారు. మున్సిపల్, పోలీస్, రెవెన్యూ అధికారలు సమన్వయంతో నిమజ్జనాన్ని పూర్తి చేయా లని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమాల్లో ఎన్డీఏ నాయకులు సుగుణమ్మ, నరసింహ యాదవ్, ఎన్వీ ప్రసాద్, మబ్బు దేవనారాయణ రెడ్డి, పులుగోరు మురళీ, లక్ష్మీపతి రాయల్, డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్, పొలకల మల్లిఖార్జున్, వూకా విజయ్ కుమార్, కోడూరు బాలసుబ్రమణ్యం, వెంకటేశ్వర రావు, కిరణ్ రాయల్, రాజారెడ్డి, మహేష్ యాదవ్, హరిశంకర్, సరితా నాగరాజు, బాబ్జి, హేమంత్ కుమార్ పాల్గొన్నారు.



# వినాయక ఉత్సవంలో ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్

**పుత్తూరు, మేజర్‌న్యూస్:** వినాయకుని కృప కటాక్షాలతో ప్రజలందరు సంతోషంగా ఉండాలని నగరి నియోజకవర్గ ఎమ్మెల్యే గాలి భాను తెలిపారు. వినాయక చవితి పురస్కరించుకొని, పుత్తూరు కాపు వీధిలో గేటు పుత్తూరు క్యాబిన్ సెంటర్ నందు వినాయకుని విగ్రహాల వద్దకు కమిటీ వారు ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్‌ను ఆహ్వానించి స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ముందుగా రాష్ట్ర ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేస్తున్నా నని, మనం పూజించే దేవుళ్ళలో మొట్టమొదటగా పూజించేది వినాయక స్వామినేనని, భారతదేశము మొత్తంలో అతి భారీగా చేసేటువంటి సంబరం వినాయక చవితి అని, ఆ వినాయకుని కృపాకటాక్షా లతో సమస్త జనులందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో తులతూగాలని భగవంతున్ని కోరుకుంటున్నట్లు అన్నారు. ఈ కార్యక్రమాల్లో మాజీ మున్సిపల్ చైర్మన్ బిసిఆర్ యుగంధర్, మురళి, టిడిపి రాష్ట్ర వాణిజ్య ప్రధాన కార్యదర్శి, డిఎస్ గణేష్, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# ఈస్ట్ ఎస్ఐగా నాగేంద్రబాబు

**తిరుపతిబ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి ఈస్ట్ పోలీస్‌స్టేషన్ ఎస్ఐగా నాగేంద్రబాబు బాధితులు స్వీకరించారు. ఈయన తిరుపతి రూరల్ పోలీస్ స్టేషన్లో ఎస్ఐగా, పనిచేస్తూ ఈస్ట్ పోలీస్ స్టేషన్కు బదిలీ చేశారు. గతంలో కూడా ఈస్ట్ పోలీస్ స్టేషన్ ఎస్ఐగా పని చేశారు. ఎస్ఐ నాగేంద్రబాబు మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణకు తాను శక్తివంతం లేకుండా కృషి చేస్తానని వివరించారు. మర్యాదపూర్వకంగా ఉన్నతాధికారులను కలిశారు.

# గంజాయి తరలిస్తున్న ముగ్గురు అరెస్టు

**30 కేజీల గంజాయి స్వాధీనం**

**గూడూరు, మేజర్‌న్యూస్:** గూడూరు జాతీయ రహదారిపై గూడూరు రూరల్ ఎస్ఐ మనోజ్ కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ తనిఖీలలో భాగంగా గూడూరు బైపాస్ జంక్షన్‌లో వైజాగ్ నుండి చెన్నై వెళ్తున్న ఆర్టీసీ బస్సులో ఉన్న ముగ్గురు వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపించడంతో వారిని అదుపులో తీసుకొని విచారించగా వారి 30 కేజీల 900 గ్రాముల గంజాయిని తరలిస్తున్నట్లు గుర్తించారు. దీంతో ఆ ముగ్గురిని అదుపులోకి తీసుకొని గంజాయిని సీజ్ చేసి వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. గంజాయి విలువ సుమారు రూ. 3లక్షలు ఉంటుందని అంచనా వేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తు న్నట్లు ఎస్సై తెలిపారు.



# కాణిపాకం దేవస్థానంకు ఐఎస్ఓ సర్టిఫికేట్

**ఐరాల, మేజర్‌న్యూస్:** కాణిపాకం వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానంనకు అత్యంత ప్రతిష్టాత్మమైన ఐఎస్ఓ సర్టిఫికెట్లను ఆదివారం వినాయక చవితి సందర్భంగా స్వామివారి ఆలయంలో హైదరాబాద్‌కు చెందిన ఎండీ శివయ్య శాసనసభ్యులు కలికిరి మురళీ మోహన్‌కి దేవస్థానం ఈఓ గురు ప్రసాద్‌కి అందజేశారు. ఆలయంలో జరుగుతున్న ఆహార భద్రత నాణ్యత ప్రమాణాలపై, ఆలయ విభాగం, పరిపాలన విభాగం, ప్రమాణాలపై ఈ సర్టిఫికెట్లను అందజేశారు, ఈ కార్యక్రమంలో దేవస్థానం మాజీ చైర్మన్ మణి నాయుడు, ఆలయం ఏఈఓ విద్యాసాగర్ రెడ్డి, సూపరింటెండెంట్లు, స్థానిక నాయకులు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.
కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116

## భక్తులను ఆకట్టుకుంటున్న గణనాధుడు

**సూళ్లూరుపేట, మేజర్‌న్యూస్:** సూళ్లూరు పేట పట్టణ ప్రాంతంలోని వినాయక చవితి వేడుకల్లో భాగంగా షార్ బస్టాండు సెంటర్లో కొలువు తీరిన గణనాధుడు దర్శించుకునేందుకు పెద్ద సంఖ్యలో భక్తులు విచ్చేశారు. ఇందులో భాగంగా ప్రముఖ పారిశ్రామిక వేత్త శ్రీసిటి అధినేత సన్నారెడ్డి రవీంద్రరెడ్డి 'సూళ్లూరు పేట తెలుగు దేశంపార్టీ ఇన్‌చార్జీ నెలవల సుబ్రమణ్యం, సుదాకర్ రెడ్డి, కిషోర్‌లు గణనాధుడును దర్శించు కున్నారు వీరికి గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు బైరి పార్థ శారదిరెడ్డి పొన్న కాటయ్యలు ప్రసాదాలు అందజేశారు



## ఘనంగా నితిన్ సంపత్, అభిరామిల వివాహం

### నతన దంపతులను ఆశీర్వదించిన పలువురు ప్రముఖులు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** నరువి ఆసుపత్రి వ్యవస్థాపకుడు డాక్టర్ జీవీ సంపత్ కుమారుడు నితిన్ సంపత్, అడయార్ ఆనంద్ భవన్ అధినేత కెటి వెంకటేషన్ కుమార్తె అభిరామితో ఈనెల 5న వారి వివాహం ఘనంగా జరిగింది. చెన్నై నీలాంగరైలోని ఆర్కే కన్వెన్షన్ సెంటర్‌లో జరిగిన నితిన్ సంపత్, అభిరామిల వివాహ మహోత్సవ వేడుకలకు పలువురు మంత్రులు జడ్జిలు, వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి పన్నీరుసెల్వం, మాజీ గవర్నర్ తమిళిసై సౌందర రాజన్, మాజీ కేంద్ర మంత్రి జీకే వాసన్, టీటీడీ బోర్డ్ మాజీ సభ్యుడు శేఖర్ రెడ్డి, యూనివర్సిటీల చాన్సలర్‌లు ఆశీర్వాదం చేసిన వారిలో ఉన్నారు.



## అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు

### రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ సిఐ నెట్టికంటయ్య

**చిత్తూరు క్రైమ్, మేజర్‌న్యూస్:** చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ సిఐ నెట్టికంటయ్య తెలిపారు. ఆదివారం నగరంలోని స్థానిక రెండవ పట్టణ పోలీస్‌స్టేషన్‌పరిధిలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్న యువ కులకు కౌన్సిలింగ్ ఇచ్చారు. యువత మత్తు పదార్థాలకు బానిసలై భవిష్యత్తును అస్తవ్యస్తం చేసుకుంటున్నారని, భావితరాలకు మార్గదర్శకంగా ఉండాల్సిన యువత మత్తు పదార్థాలకు బానిసలై పోతున్నారని, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిని ఉపేక్షించేది లేదని తెలిపారు.



## భక్తిశ్రద్ధలతో వినాయక చవితి వేడుకలు

### చిత్తూరు నియోజకవర్గ ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** వినాయక చవితి వేడుకలను చిత్తూరు నగర వాసులు శని, ఆదివారాలలో అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఈ క్రమంలో స్థానిక 3 వ డివిజన్ పరిధిలోని దొడ్డిపల్లిలో సంపద వినాయకస్వామి యూత్ ఆధ్వర్యంలో స్వామి వారి 25వ వార్షిక వినాయక చవితి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చిత్తూరు నియోజకవర్గ ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ పాల్గొన్నారు. ఈ క్రమంలో అత్యంత సుందరంగా అలంకరించిన సంపద వినాయక స్వామి కి అర్చకులు ఢిల్లీ స్వామి ఆధ్వర్యంలో తొలి పూజ చేసి తెర తొలగించారు. అనంతరం దొడ్డిపల్లితో పాటు పరిసర గ్రామాలకు చెందిన భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా సంపద వినాయక స్వామి ఈ సందర్భంగ్గా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత 24 సంవత్సరాలుగా దొడ్డిపల్లి గ్రామంలోని సంపద వినాయక స్వామి వారికి వైభవంగా చవితి వేడుకలను నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ రాజేష్ కుమార్ రెడ్డి, ఇతర టిడిపి నాయకులు పాల్గొన్నారు.





## అంతర్జాతీయ అక్షరాస్యతా దినోత్సవం సందర్భంగా కథా ప్రపంచం పుస్తకం ఆవిష్కరణ

### పలమనేరు గ్రంథాలయంలో కథా ప్రపంచం2023 పుస్తకం ఆవిష్కరణ

### ప్రముఖ రచయిత జొన్నవిత్తుల శ్రీరామచంద్రమూర్తి

**పలమనేరు, మేజర్‌న్యూస్:** అంతర్జాతీయ అక్షరాస్యతా దినోత్సవం సందర్భంగా పలమనేరు గ్రంథాలయంలో సాహిత్య కార్యక్రమాన్ని పలమనేరు రచయితల సంఘం నిర్వహించింది. అంతర్జాతీయ అక్షరాస్యతా దినోత్సవం సందర్భంగా పలమనేరు గ్రంథాలయంలో జరిగిన సమావేశంలో కథా ప్రపంచం 2023 ఆవిష్కరణ జరిగింది. దివంగత కెమిస్ట్రీ అధ్యాపకులు మలిశెట్టి సీతారాం పేరిట ఎమ్మెస్సార్ ఎడ్యుకేషనల్ సొసైటీ జాతీయ స్థాయిలో నిర్వహించిన తెలుగు కథల పోటీలోబహుమతి పొందిన కథలతో ప్రచురితమైన కథా ప్రపంచం 2023 కథా సంకలనం పరిచయకార్యక్రమం పలమనేరు శాఖా గ్రంథాలయంలో ఆదివారం ఉదయం పలమనేరు రచయితల సంఘం ఆధ్వర్యంలో జరిగింది.ప్రముఖ కథా నవలా రచయిత జొన్నవిత్తుల శ్రీరామచంద్రమూర్తి పలమనేరు రచయితల సంఘం గౌరవ అధ్యక్షులు ఆర్. మాధవ్ కథా ప్రపంచం 2023 పుస్తకాన్ని ఆవిష్కరించారు. రచయితలు యుగంధర్, దోర్నాదుల సిద్ధార్థ, చంద్రశేఖరయ్య, డాక్టర్ మల్లిచెట్ల దేవేంద్ర, రైతు నాయకులు ఉమాపతి, రసజ్ఞుల సమాఖ్య శ్రీపురం సీతారామయ్య, మురళీధర్, కందుకూరి సుదర్శనాచారి, నెల్లిపట్ల కేశవులు వీరభద్ర గౌడ్ తదితరులు పాల్గొన్నారు.అంతర్జాతీయ అక్షరాస్యతా దినోత్సవం పురస్కరించుకొని కథా ప్రపంచం 2023 కథా సంకలనాలను ఎమ్మెస్సార్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ తరపున మలిసెట్టి శ్యాం ప్రసాద్ రచయితలకు పాఠకులకు అందజేశారు.



## భారీ సంఖ్యలో సముద్రంలోకి వినాయక విగ్రహాలనిమజ్జనం



**వాకాడు, మేజర్‌న్యూస్:** వినాయక చవితి పండుగను పురస్కరించుకొని తూపిలి పాలెం సముద్రం తీరాన పోలీసులు, రెవెన్యూ బందో బస్తు మధ్య ఆదివారం భక్తుల భారీ సంఖ్యలో వినాయక విగ్రహాలు నిమజ్జనం కార్యక్రమం నిర్వహించారు. తూపిలి పాలెం బంగాళా ఖాతం సముద్రం తీరాన వాకాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ హుస్సేన్ భాష ఆధ్వర్యంలో, ఎస్సై నాగబాబు, కోట ఎస్సై పవన్ కుమార్, వాకాడు సర్కిల్ పరిధిలోని పోలీసులు బందోబస్తు పక్కాగా ఏర్పాటు చేశారు, భక్తులకు ఎలాంటి ఆవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రత్యేక చర్యలు చేపట్టారు, రోడ్డు మార్గంలో అంతరాయం కలగకుండా అడుగడుగున పోలీసులను పెట్టారు, పండగ పురస్కరించుకొని వచ్చినటువంటి భక్తులకు సముద్రంలో వినాయక విగ్రహాలు నిమజ్జనం ప్రశాంతంగా ఆనందంగా భక్తులు జరుపుకుంటున్నారు. మొదటి రోజు గ్రామాల నుండి ఇప్పటివరకు 100కిపైగా వినాయక విగ్రహాలు సముద్రంలో నిమజ్జనం కార్యక్రమం జరిగిందని ఎస్ఐ నాగబాబు తెలిపారు. గూడూరు సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా, గూడూరు డిఎస్పి వి.వెంకటరమణ ఆకస్మికంగా పర్యటన.... వాకాడు మండలంతూపిలి బంగాళాఖాతం సముద్రం వద్ద గూడూరు సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా, గూడూరు డిఎస్పి వెంకటరమణ వినాయక విగ్రహాల నిమజ్జనం సముద్రం చోట క్షుణ్ణంగా పరిశీలించారు. భక్తులకు ఎలాంటి అంతరాయం కలగకుండా, అవాంఛనీయ సంఘటన జరగకుండా చూసుకోవాలని అధికార యంత్రాంగానికి తెలియజేశారు. గూడూరు సబ్‌కలెక్టర్ రాఘవేంద్ర మీనా మాట్లాడుతూ తూపిలి పాలెం జరుపుకుంటున్న భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా రెవెన్యూ అందరి అధికారులు కోఆర్డినేట్ చేసుకుని పోవాలన్నారు, అవసరమైతే బోట్లను అత్యవసర సమయంలో వాడు కోవాలన్నారు, మెడికల్ క్యాంపులు అందుబాటులో ఉండాలన్నారు. గూడూరు డిఎస్పి వెంకటరమణ కుమార్ మాట్లాడుతూ పోలీస్ యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలన్నారు, రోడ్డు మార్గాన ఎప్పటికప్పుడు పోలీసులు గస్తీలో ఉండాలన్నారు, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసుకోవాల్సిన బాధ్యత పోలీసు దేనని హెచ్చరించారు.



## సమాజ మార్గదర్శకులు గురువులు

### పురస్కారాల ప్రధానోత్సవంలో వక్తలు పిలుపు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** విద్యా జ్ఞానంతో పిల్లలను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దుతూ తద్వారా సమాజ శ్రేయస్సుకు నిరంతరం కృషి చేస్తూ సమాజ మార్గదర్శకులుగా నిలిచిన గురువులను గౌరవించడం బాధ్యత అని పలువురు వక్తలు తెలిపారు. అభిలాష హెల్పింగ్ హ్యాండ్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ 136వ జయంతిని పురస్కరించుకొని మహతి కళాక్షేత్రంలో ఆదివారం డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ పురస్కారాల ప్రధానోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎస్వీయూనివర్శిటీ వీసీ ప్రొఫెసర్ సిహెచ్ అప్పారావు, శ్వేత మాజీ డైరెక్టర్ భూమన్, మహిళా వర్శిటీ ఉపకులపతి ఉమ హాజరై ప్రసంగించారు. విజ్ఞాన వెలుగుతో పిల్లలను సన్మార్గంలో నడుపుతూ వారి ఉజ్వల భవితకు బాటలు వేసే గురువుల సేవలు మరవలేనివని కొనియాడారు. సమాజ శ్రేయస్సు కోసం నిరంతరం శ్రమించే ఉత్తమ గురువులను గుర్తించి వారిని సత్కరిస్తున్న అభిలాష హెల్పింగ్ హ్యాండ్స్ నిర్వాహకులు అభినందనీయులన్నారు. గురుతర బాధ్యతలు, గురువు విశిష్టతను గురించి వారు వివరించారు. ఈ సందర్భంగా విద్యారంగంతో పాటు వివిధ రంగాలలో విశిష్ట సేవలు అందిస్తున్న వారికి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ పురస్కారాలతో ఘనంగా సత్కరించారు. అలాగే పుష్ప గౌడ్. పి.శ్రీరామమూర్తి, సీఆర్. శ్రీరాములు, బి.వెంకటరాజుకు నంది అవార్డులు, యోగేష్బాబు, విజ్ఞత, బత్తుల అర్చన, షేక్ లాదర్బాషా, లక్ష్మీనారాయణ, అమృత్కుమార్, మధుసూదన్, టి.శ్రీదేవి, ప్రసాదాజులకు ఎక్సలెన్స్ అవార్డులతో సత్కరించి అభినందించారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో అభిలాష హెల్పింగ్ హ్యాండ్స్ అధినేత సరోజమ్మ, నారాయణరెడ్డి, మధు, లోకేష్ రాజు, రాజగోపాల్, ఉపాధ్యాయులు, వివిధ రంగాల ప్రముఖులు పాల్గొన్నారు.





## బొమ్మగుంటలో ఘనంగా వినాయక చవితి వేడుకలు

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** స్థానిక బొమ్మగుట్టలో వినాయక చవితి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆదివారం జరిగిన చవితి వేడుకల్లో టిడిపి నాయకులు చెంబుకూరు రాజయ్య హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు అన్నప్రసాదాలు వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆధూరి అమ్ములు, వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## అమ్మపాలెం చంద్రయ్యకు సిపిఐ నాయకులు పరామర్శ



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** మండలంలోని అమ్మపాలెం గ్రామస్తుడు పోలూరు చంద్రయ్య గుండె నొప్పి రావడం జరిగింది. ఎంజీఎం హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న చంద్రయ్యను సీనియర్ డాక్టర్‌తో సంప్రదించి ఆరోగ్య విషయాలను సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి జనమాల గురవయ్య, కొణతనేరి మాజీ సర్పంచ్, తెలుగుదేశం పార్టీ నాయకుడు హరినాయుడు తదితరులు తెలుసుకోవడం జరిగింది.

## దొరబాబుకు అవార్డు ప్రదానం



**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** మండలంలోని కే పి అగ్రహారం పంచాయతీ పరిధిలో ఉన్న జాండ్లపేట ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న దొరబాబుకు తెలుగు భాష రచయితల సంఘం ఆధ్వర్యంలో చిత్తూరు జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశ ప్రాంగణంలో సర్వేపల్లి స్మారక జాతీయ పురస్కారం గ్రహీత అవార్డును ప్రధానం చేస్తారు.

## అనుమానాస్పదస్థితిలో వ్యక్తి ఆత్మహత్య

### - రెండవ పట్టణ సి ఐ నెట్టికంటయ్య

**చిత్తూరు క్రైమ్ మేజర్ న్యూస్:** అనుమానాస్పద స్థితిలో వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధి లోని గిరింపేటలో చోటుచేసుకుంది. రెండవ పోలీస్ స్టేషన్ సీఐ నెట్టికంటయ్య వివరాల మేరకు నగరం లోని స్థానిక గిరింపేట లోని చిల్డ్రన్స్ పార్కు నందు చిత్తూరు నగరంలోని స్థానిక శరవణ పురానికి చెందిన శంకర్ పిళ్లై వయస్సు 68 సంవత్సరాలు, ఉరి వేసుకుని మృతి చెందినట్లు తెలిపారు.కారణాలు దర్యాప్తులో తెలియాల్సి ఉంది.



## శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ఘనంగా వినాయక చవితి ఉత్సవాలు

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి నియోజకవర్గంలో శనివారం వినాయక చవితి ఉత్సవాలుఘనంగా నిర్వహించారు. తొట్టంబేడు, ఏర్పేడు శ్రీకాళహస్తి రూరల్ శ్రీకాళహస్తి పట్టణంలో సంబంధిత వినాయక మండపాలు కమిటీలు ఆధ్వర్యంలో ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి. బిజెపి నేత కోలా ఆనంద్. జనసేన పార్టీ ఇన్చార్జి కోట వినుత చంద్రబాబు. ఇతర పార్టీలు నాయకులు ఉత్సవాలలో పాల్గొన్నారు. శ్రీకాళహస్తి పట్టణం హౌసింగ్ బోర్డ్ 28 వార్డులో శనివారం వినాయక చవితి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. వినాయక చవితి ఉత్సవాలకు ఇతర ప్రాంతాలలో ఉన్న స్థానికులు వినాయక చవితి ఉత్సవాలకు హాజరై ఘనంగా జరుపుకున్నారు. ఉత్సవాలలో యువకులు, పిల్లలు, పెద్దవారు సైతం కేరింతలతో ఆటపాటలతో ఉత్సాహంగా జరుపుకున్నారు. వినాయక చవితి ఉత్సవాలలో భాగంగా అన్నదానం నిర్వహించారు. అనంతరం యువకులు ప్రతి సంవత్సరం లాగే ఉట్టి కొట్టి వినాయక చవితి ఉత్సవాలను అంగరంగ వైభవంగా



నిర్వహించారు. ఈ ఉత్సవాలలో తిరుపతి పార్లమెంట్ బిసి విభాగం కార్యనిర్వహక కార్యదర్శి అత్తిరాల భాస్కర్ గౌడ్,పేట శేఖర్, రవిశంకర్ కచ్చి పేట, సునీల్, కార్తీక్, గోవింద్, మహేష్, రూపేష్ తదితరులు పాల్గొన్నారు.

## "సర్వేపల్లి" మార్గం సదా అనుసరణీయం

**తిరుపతి రూరల్ మేజర్‌న్యూస్:** సర్వేపల్లి రాధాకృష్ణన్ 136వ జయంతిని పురస్కరించు కొని అభిలాష హెల్పింగ్ హ్యాండ్స్ సంస్థ ఆదివారం తిరుపతి మహతి ఆడిటోరియంలో నిర్వహించిన కార్యక్రమానికి ఎస్వీ, పద్మావతి విశ్వవిద్యాలయాల వైస్ ఛాన్సలర్లు సిహెచ్ అప్పారావు, వి.ఉమ, శ్వేత మాజీ డైరెక్టర్ భూమన్ లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు విద్యారంగంతో పాటు ఇతర రంగాల్లో సేవలందిస్తూన్న పలువురు ఉపాధ్యాయులు, రిటైర్డ్ టీచర్లు తదితరులకు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జీవిత సాఫల్య బంగారు నంది, ఎక్సలెన్సీ, ఉత్తమ గురువుల పురస్కారాలు ప్రదానం చేసి, ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో వారు మాట్లాడుతూ అభిలాష హెల్పింగ్ హాండ్స్




ఆర్గనైజేషన్ చేస్తున్న కృషి అభినందించారు. ఇలాంటి సంస్థలకు ప్రజలు ప్రోత్సాహం, సహకారం అందించాలని కోరారు. సంస్థ వ్యవస్థాపక అధ్యక్షురాలు డాక్టర్ ఎస్. సరోజనమ్మ రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ పేద ప్రజలకు అండగా ఉంటూ నిస్వార్థ సేవలు అందిస్తుండడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా పీలేరుకు చెందిన చిన్న ఎర్రయ్య బృందం ప్రదర్శించిన సాక్సోఫోన్ కచ్చేరి, శ్రీకాళహస్తికి చెందిన ప్రణతి రెడ్డి భరతనాట్యం అందరిని మంత్రముగ్ధులను చేశాయి. కార్యక్రమంలో భాగంగా నంది అవార్డులను పుష్ప గౌడు, పుట్టంరాజు శ్రీరామచంద్రమూర్తి, బంధం వెంకటరాజు, సి ఆర్ శ్రీరామ, ఎక్సలెన్సీ అవార్డులను డాక్టర్ యోగేష్ బాబు తుంగ, విజిత కృష్ణంశెట్టి, ఖాదర్ బాష షేక్, లక్ష్మీ నారాయణ, అమృత్ కుమార్ మధుసూదన్, శ్రీదేవి, దిగళా ప్రసాద్ రాజు, మరో 25 మందికి పురస్కారాలు ప్రధానం చేశారు. కార్యక్రమంలో పద్య కవి జలక నూరి మురళీధర్‌రాజు, నారాయణరెడ్డి, మధు, లోకేష్, రాజగోపాల్ పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఆదిమూలంకు దళిత సంఘాల మద్దతు

**సత్యవేడు ,(తిరుపతి బ్యూరో),మేజర్‌న్యూస్:** సంచనాలకు కేరాఫ్ అడ్రస్‌గా మారిన సత్యవేడు ఎమ్మెలే ఆదిమూలంపై వచ్చిన అభియోగాలు , లైంగిక ఆరోపణలపై దళిత సంఘాలు ,దళిత నాయకులు ఎమ్మెల్యే కు మద్దతుగా పెద్ద ఎత్తున ఆదివారం సత్యవేడు మండల కేంద్రంలో ర్యాలీని నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.అనంతరం సత్యవేడు ఎమ్మెల్యే పై వరలక్ష్మి చేసిన ఆరోపణలు అవాస్తవమని కావాలనే ఆయనకు వ్యతిరేకులు అదిమూలం పై బురద చల్లుతున్నారని , ఆయన్ని ఏదో విధంగా దెబ్బతీయలనే కక్ష సాదింపులు తప్ప మరేవీ కావని వారు నినాదాలు చేశారు ,రాజకీయంగా గెలవలేక పోయినా ఆయన పై నేరాపనలు ఈ విధంగా చేయించడం చాలా ఘోరమని వారు మండిపడ్డారు,ఆయన పరువుకు భంగం కలిగిస్తున్నారు తప్ప అతను ఏ తప్పు చేయలేదని దళిత సంఘ నాయకులు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు , చేయని నేరానికి ఎమ్మెల్యే పై కేసు పెట్టడం దారుణమని దీనికి కారకులైన వరలక్ష్మిని వెంటనే అరెస్టు చేయాలంటూ డిమాండ్ చేస్తూ నినాదాలు చేశారు.



సత్యవేడు లో ఎమ్మెల్యేకి మద్దతుగా నినాదాలు చేస్తున్న దళిత నాయకులు